జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జులు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528


కృష్ణ | ఆదివారం 26 ఏప్రిల్ 2026 | సంపుటి : 01 | సంచిక : 294 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రమ సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో
# కేంద్ర నిర్ణయం సరైనదే

- మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకురావడం మంచిదేనన్న సీఎం
- దేశంలోని మహిళలంతా గట్టిగా సంకల్పించుకుంటే ఈ బిల్లు ఎలాగైనా అమలు అవుతుందని స్పష్టం
- లింగ సమానత్వంతో మహిళలకు సమాన అవకాశాలుంటాయన్న చంద్రబాబు



అమరావతి

మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో కేంద్ర నిర్ణయం సరైనదేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. లింగ సమానత్వం, మహిళలకు సమాన అవకాశం కల్పించేందుకు తీసుకువచ్చిన బిల్లు అని గుర్తు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రతిపక్షాలు ఎందుకు వ్యతిరేకించాయో అర్థం కాని పరిస్థితి నెలకొందని - మిగతా3లో



## అనవసరంగా లాగారు

- పుస్తక వివాదంపై నరవణె స్పందన
- రాహుల్‌పై పరోక్ష విమర్శలు
- ప్రమరణకు ముందే ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీపై వివాదం
- రక్షణ మంత్రిత్వశాఖ సూచనతో పుస్తకం నిలిపివేత
- ఇది ముగిసిన అధ్యాయమంటున్న మాజీ సైన్యాధ్యక్షుడు
- రాహుల్ వ్యాఖ్యలపై పరోక్షంగా స్పందించిన నరవణె

## అజారుద్దీన్, కోదండరామ్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలకు
# లైన్‌క్లియర్

- ఫైల్‌పై ఆమోదముద్ర వేసిన గవర్నర్
- గత మూడేళ్లుగా గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై వివాదం
- ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాల ఫైల్‌పై గవర్నర్ సంతకం
- గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై త్వరలో గెజిట్ నోటిఫికేషన్



హైదరాబాద్

మంత్రి అజారుద్దీన్, కోదండరామ్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలకు లైన్‌క్లియర్ అయింది. ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాల ఫైల్‌పై గవర్నర్ సంతకం చేశారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై త్వరలో గెజిట్ నోటిఫికేషన్ వెలువడనుంది. అయితే ఇప్పటికి గత మూడేళ్లుగా గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై వివాదం కొనసాగుతోంది. ఈ నెల 30లోగా ఎమ్మెల్సీ కాకపోతే అజారుద్దీన్ మంత్రి పదవి కోల్పోతారు. ఎమ్మెల్సీ అభ్యర్థిత్వలు త్వరగా తీర్చాలని ఇటీవల సీఎం గవర్నర్‌ను కోరారు. గత సంవత్సరం అక్టోబరు 31న మంత్రిగా మహమ్మద్ అజారుద్దీన్ - మిగతా3లో

## మోదీ, మమత ఇద్దరూ ఒక్కటే

- వారు ధనవంతులకే సాయం చేస్తారు
- దేశంలో రెండు సిద్ధాంతాల మధ్య పోరాటం జరుగుతోంది-
- కాంగ్రెస్‌కు ఐకమత్యం, సోదరభావం ఉంది
- కానీ బీజేపీకి విద్వేషం ఉంది
- మోదీ, మమతపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డ రాహుల్ గాంధీ



## పాక్‌లో నీటి కొరత

- సింధూ నదీజలాలపై 'దాయాది' కాళ్ల బేరానికి రానుందా?
- పహల్గాం ఉగ్రదాడి తర్వాత సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపేసిన భారత్
- నీటి కొరతతో భారత్‌తో చర్చలకు వచ్చే యోచనలో పాకిస్థాన్





## మణిపూర్‌లో మళ్లీ ఉద్రిక్తత..

- సీఎం నివాసం వద్దకు ర్యాలీకి నిరసకారులు యత్నం
- ఏప్రిల్ 7న బిష్ణుపూర్ జిల్లాలో ఒక వ్యక్తి ఇంటిపై మోర్టార్ దాడి జరిగినట్లు అనుమానం
- ఇంఫాల్‌లో మణిపూర్ సమగ్రతా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



## ఆర్టీసీ విలీన ప్రక్రియ
# పూర్తి చేస్తాం

- ఆర్టీసీ విలీనం గురించి ఎన్నికల అజెండాలో పెట్టాం
- తెలంగాణ ప్రభుత్వంలో టీజీఎస్‌ఆర్టీసీ విలీనంపై మంత్రి పొన్నం ప్రభాకర్
- ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం
- కవిత రాజకీయ పార్టీపై స్పందించిన పొన్నం

హైదరాబాద్

టీజీఎస్‌ఆర్టీసీ విలీనం గురించి ఎన్నికల అజెండాలో పెట్టామన్న తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇన్నాళ్లు వేచిచూడాల్సి వచ్చిందని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమస్య పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ప్రయత్నిస్తూనే ఉందని స్పష్టం చేశారు. ప్రేరేపితం వల్లనో మరిదేని - మిగతా3లో

## బీఆర్ఎస్ తెలంగాణ ఆత్మను
# కోల్పోయింది



- కవిత కొత్త పార్టీ.. 'తెలంగాణ రాష్ట్ర సేన' ఆవిర్భావం..
- కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు
- తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పేరుతో కొత్త పార్టీని ప్రకటించిన కవిత
- కేసీఆర్ మారిపోయారని, ఆయన మన మనిషి కాదంటూ తీవ్ర విమర్శలు
- సామాజిక తెలంగాణే లక్ష్యమని, రెండేళ్లలో అధికారంలోకి వస్తామని ధీమా
- తప్పకుండా తెలంగాణకు ముఖ్యమంత్రిని అవుతానని స్పష్టం చేసిన కవిత

హైదరాబాద్

తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్)' పేరుతో తన పార్టీని ప్రకటించి, రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మునీరాబాద్‌లోని అద్వయ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన సభలో ఆమె పార్టీ పేరును, జెండాను ఆవిష్కరించారు. పసుపు, ఆకుపచ్చ, నీలం రంగులతో కూడిన జెండా మధ్యలో తెలంగాణ మ్యాప్, దానిపై టీఆర్ఎస్ అనే అక్షరాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన సభలో కవిత మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ, దాని నాయకత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. - మిగతా3లో



## ఆప్ ప్రస్తుత దుస్థితికి పార్టీ అధిష్ఠానానిదే పూర్తి బాధ్యత

- ఆమ్ ఆద్మీ పార్టీని రాఘవ్ చడ్డా సహా ఏడుగురు ఎంపీలు వీడడంపై స్పందించిన సామాజిక కార్యకర్త అన్నా హజారే
- నాయకులు పార్టీని ఎందుకు వీడుతున్నారో పార్టీ అధినాయకత్వాలు తప్పక ఆత్మపరిశీలన చేసుకోవాలని వెల్లడి

## హోంమంత్రి వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేవిగా ఉన్నాయి

- హింసను ప్రేరేపించే వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రిపై కేసు వేస్తాం
- అలాంటి వ్యాఖ్యలతో బెంగాల్‌లో గెలవాలనుకుంటే ఎప్పటికీ గెలవలేరు
- బెంగాల్ ప్రజలు అలాంటి వ్యాఖ్యలను ఏమాత్రం అంగీకరించరు
- అసెంబ్లీ ఎన్నికల తర్వాత బెంగాల్‌లోని టీఎంసీ గూండాలను తలకిందులుగా వేలాడదీస్తాం



# ఆప్ ప్రస్తుత దుస్థితికి పార్టీ అధిష్ఠానానిదే పూర్తి బాధ్యత

ఆప్ సీనియర్ నేత రాఘవ్ చడ్డా పార్టీని వీడడంపై సామాజిక కార్యకర్త అన్నా హజారే కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ నిర్ణయాలు తీసుకునే హక్కు ప్రతి వ్యక్తికీ ఉంటుందని అభిప్రాయపడ్డారు. నేతలు పార్టీని ఎందుకు వీడుతున్నారో పార్టీ నాయకత్వాలు తప్పక ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు. ఆప్ సరైన మార్గంలో నడిచి ఉంటే ఆ పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీలు పార్టీని వీడి ఉండేవారు కాదని తెలిపారు. ఆప్ ప్రస్తుత దుస్థితికి పార్టీ అధిష్ఠానానిదే పూర్తి బాధ్యత అని పేర్కొన్నారు. మహారాష్ట్రలోని అహిల్యానగర్ జిల్లాలో విలేకరులతో మాట్లాడుతూ అన్నా హజారే ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ ఒక అభిప్రాయాన్ని కలిగి ఉండే హక్కు ఉంది. వారు (రాఘవ్ చడ్డా, ఇతర ఎంపీలు) పార్టీలో ఏదో ఒక ఇబ్బందిని ఎదుర్కొని ఉంటారు. అందుకే వారు పార్టీని వీడారు. ఆప్ సరైన దిశలో పయనించి ఉంటే వారు పార్టీని వదిలిపెట్టి ఉండేవారు కాదు. ఒక పార్టీని వీడాలనే రాజకీయ నిర్ణయం వెనుక ఎప్పుడూ కొన్ని అంతర్లీన కారణాలు ఉంటాయి. వీటిని విస్తృత ప్రజాస్వామ్య కోణంలో చూడాలి. చడ్డా, ఇతర ఎంపీలు ఆమ్ ఆద్మీ పార్టీని వీడటానికి ఏదో ఒక కారణం కచ్చితంగా ఉండి ఉంటుంది. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీలో కొనసాగాలి? ఏ పార్టీని వీడాలి? అనే విషయంపై ప్రతి వ్యక్తికీ తన సొంత అభిప్రాయం ఉంటుంది" అని అన్నా హజారే పేర్కొన్నారు.



**ఆప్ షాకిచ్చిన చడ్డా**

కాగా, ఏప్రిల్ 25 (శుక్రవారం)న ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. పంజాబ్ రాజ్యసభ ఎంపీ రాఘవ్ చడ్డా, అశోక్ మిట్టల్, సందీప్ పాఠక్ సహా ఏడుగురు ఆప్ రాజ్యసభ ఎంపీలు బీజేపీలో చేరనున్నట్లు వెల్లడించారు. కేవలం తాను మాత్రమే కాకుండా, ఆప్? రాజ్యసభ సభ్యుల్లో 2/3వ వంతు మంది ఎంపీలు కమలం పార్టీలో విలీనం కానున్నారని రాఘవ్ చడ్డా ప్రకటించారు. ఈ క్రమంలో ఆప్, ఆ పార్టీ అధినాయకత్వంపై చడ్డా తీవ్ర విమర్శలు చేశారు.

ఆప్‌నకు దూరమై- ప్రజలకు దగ్గరవుతున్నాను : రాఘవ్ చడ్డా
ఏ ఉద్దేశాలతో ఆప్ ఏర్పడిందో వాటికి దూరంగా జరిగిందని రాఘవ్ చడ్డా ఆరోపించారు. కొన్నేళ్లుగా దేశం కోసం కాకుండా వ్యక్తిగత ప్రయోజనాల కోసం పనిచేస్తోందని విమర్శించారు. తాను ఆప్ నేరాల్లో భాగం కావాలని అనుకోవడం లేదన్నారు. సరైన పార్టీలో ఉన్న భావన తనలో లేదని, అందుకే ఆప్‌నకు దూరమై, ప్రజలకు దగ్గరవుతున్నానని వెల్లడించారు. తన జీవితంలోని 15 ఏళ్లను ఆప్? కోసం ధారపోశానని తెలిపారు. కానీ ఇప్పుడు ఆ పార్టీ నిజాయితీని వదిలేసిందన్నారు.

**కేజ్రీవాల్ సన్నిహితుడిగా పేరు**

కాగా, 2012లో ఆమ్? ఆద్మీ పార్టీ ఆవిర్భావం నుంచి ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వెన్నంటే రాఘవ్ చడ్డా నిలిచారు. కేజ్రీవాల్‌కు అత్యంత నమ్మకస్తుడిగా ఉన్నారు. 2015లో ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో ఆప్? విజయం సాధించడంలో చడ్డా కీలకంగా వ్యవహరించారు. అయితే, గత కొంత కాలంగా పార్టీ నాయకత్వంలో ఆయనకు విభేదాలు వచ్చాయి. దీంతో చడ్డాను రాజ్యసభలో ఆప్? డిప్యూటీ లీడర్ పదవి నుంచి తీసేశారు. అంతేకాదు సభలో మాట్లాడేందుకు పార్టీ కోటా నుంచి సమయం ఇవ్వకూడదంటూ రాజ్యసభ ఛైర్మన్‌కు లేఖ రాశారు. దీంతో ఆమ్ ఆద్మీ పార్టీ, రాఘవ్ చడ్డాకు ఉన్న విభేదాలు బయటపడ్డాయి. అనంతరం ఏర్పడిన పరిణామాల నేపథ్యంలో రాఘవ్ చడ్డా ఆప్‌నకు గుడ్ బై చెప్పి బీజేపీ గూటికి చేరారు. అయితే ఆప్‌ను రాఘవ్ చడ్డా వీడడంపై కేజ్రీవాల్ శుక్రవారం స్పందించారు. పంజాబీలకు బీజేపీ మరోసారి ద్రోహం చేసిందని మండిపడ్డారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. బీజేపీ ఆపరేషన్ లోటస్‌ను మళ్లీ మొదలుపెట్టిందని ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ ఆరోపించారు. తమ ఏడుగురు ఎంపీలను ప్రలోభపెట్టడానికి ఈడీ, సీబీఐలను వాడుకుందని విమర్శించారు.

# అనవసరంగా లాగారు

భారత సైన్యం మాజీ అధిపతి జనరల్ మనోజ్ నరవణె రచించిన ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకంపై నెలకొన్న వివాదం మరోసారి చర్చనీయాంశమైంది. ఆ అంశంపై తాజాగా స్పందించిన నరవణ, ప్రచురణకు ముందే తన పుస్తకాన్ని వెలుగులోకి తీసుకువచ్చి అనవసరంగా వివాదంలోకి లాగారని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పరోక్షంగా విమర్శలు చేశారు. ఇటీవల ఆయన రచించిన ద క్యూరియస్ అండ్ ద క్లాసిఫైడ్: అన్ ఎర్తింగ్ మిలిటరీ మిత్స్ అండ్ మిస్టరీస్ పుస్తకం విడుదలైంది. ఈ నేపథ్యంలో ప్రముఖ ఆంగ్ల మీడియా సంస్థ ఇచ్చిన ఇంటర్వ్యూలో నరవణె పలు విషయాలను వెల్లడించారు. ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకం వివాదం గురించి మాట్లాడిన ఆయన, ఆ అంశం తనకు ముగిసిపోయిన అధ్యాయం అని స్పష్టం చేశారు. నరవణె మాట్లాడుతూ, "రక్షణ మంత్రిత్వశాఖ పుస్తకాన్ని పూర్తిగా పరిశీలించే వరకు ప్రచురణను నిలిపివేయాలని ప్రచురణకర్తలకు సూచించింది. ఆ నిర్ణయంతో విషయం అక్కడితో ముగిసిపోయింది. నేను కూడా ముందుకు సాగాను. అయితే ప్రచురితం కాని పుస్తకాన్ని బయటకు తీసుకువచ్చి దానిపై చర్చలు జరపడం, నన్ను కూడా అందులోకి లాగడం సమంజసం కాదు" అని పేర్కొన్నారు. ఈ పుస్తకం నేపథ్యంలో గల్వాన్ ఘర్షణల సమయంలో ప్రభుత్వ వైఖరిపై కొన్ని అంశాలు ప్రస్తావనకు రావడం అప్పట్లో పెద్ద దుమారం రేపింది. అదే సమయంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ లోక్‌సభలో ఈ పుస్తకంలోని విషయాలను ప్రస్తావించేందుకు ప్రయత్నించడం కూడా రాజకీయంగా చర్చకు దారితీసింది. ప్రచురణకు రాని పుస్తకంలోని అంశాలను సభలో ప్రస్తావించడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలో ఆయన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి.



ఇప్పుడు ఆ ఘటనను గుర్తుచేసుకుంటూ నరవణ, తనను అనవసరంగా హైలైట్ చేశారని అన్నారు.

**పుస్తకంలో జైహింద్ నినాదం మూలాలు**

"ప్రచురణ కాని పుస్తకాన్ని కోట్ చేస్తూ నన్ను వెలుగులోకి తీసుకురావడం అవసరం లేదు. అది సరైన చర్య కాదు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే, పుస్తక రచయితగా నరవణె కొత్త దిశలో ముందుకు సాగుతున్నారు. వివాదం తర్వాత ఆయన రెండు పుస్తకాలు రచించగా, వాటిలో ఒకటి ఇప్పటికే విడుదలైంది. మరో పుస్తకం కూడా త్వరలోనే రానుందని తెలిపారు. తన తాజా పుస్తకం గంభీరమైన అకాడమిక్ గ్రంథం కాకుండా పాఠకులను ఆకట్టుకునే విధంగా ఉండేలా రాసినట్లు చెప్పారు. ద క్యూరియస్ అండ్ ద క్లాసిఫైడ్ పుస్తకంలో భారత సైన్యం, నౌకాదళం, వాయుసేనలకు సంబంధించిన ఆసక్తికర కథనాలు, అపోహలు, చారిత్రక అంశాలను వివరించారు. ముఖ్యంగా జైహింద్ నినాదం మూలాలు గురించి ఆయన ప్రస్తావించారు. ఈ నినాదం స్వాతంత్ర్య సమర కాలం నుంచి ఎలా ప్రారంభమై, తరువాత భారత సాయుధ దళాల్లో ఎలా విస్తరించిందో వివరించారు.

నరవణె తెలిపిన వివరాల ప్రకారం, ప్రారంభంలో వాయుసేనలో జైహింద్ ఉపయోగం మొదలై, తరువాత సైన్యం, నౌకాదళం కూడా దాన్ని స్వీకరించాయి. ప్రస్తుతం మూడు దళాల్లో కూడా సెల్యూట్ చేసే సమయంలో జైహింద్ అనడం ఆనవాయితీగా మారింది. ఈ నినాదానికి ఉన్న చారిత్రక నేపథ్యం ఎంతో లోతైనదని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా అసోం రెజిమెంట్‌కు చెందిన సైనికుడు బద్లురామ్ కథను కూడా ఆయన పుస్తకంలో ప్రస్తావించారు. 1944లో కోహిమా యుద్ధంలో బద్లురామ్ మరణించినప్పటికీ, అతనికి కేటాయించిన రేషన్ కొనసాగుతుండటం వల్ల ఆ యూనిట్‌కు ఆహారం అందుతూ ఉండేదని తెలిపారు. ఈ సంఘటన ఆధారంగా రూపొందిన బద్లురామ్ కా బదన్ అనే పాట ఆ రెజిమెంట్‌లో ఇప్పటికీ ప్రముఖంగా వినిపిస్తుందని చెప్పారు.

ఇక 1971 యుద్ధ సమయంలో పాకిస్థాన్? చేతికి చిక్కిన పెడోంగి అనే గాడిద కథను కూడా నరవణె వివరించారు. ఆ గాడిద శత్రువుల నుంచి తప్పించుకుని, మైన్స్ మధ్యగా ప్రయాణించి తిరిగి తన యూనిట్‌కు చేరుకుందని చెప్పారు. దాని విశ్వాసం, ధైర్యానికి గుర్తింపుగా గౌరవప్రదంగా రిటైర్మెంట్ ఇచ్చినట్లు తెలిపారు. మొత్తానికి ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకం చుట్టూ నెలకొన్న వివాదం తనకు ముగిసిన అంశమని నరవణె స్పష్టం చేశారు. అయితే ప్రచురణకు ముందే దానిని రాజకీయ చర్చల్లోకి లాగడం తగదని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం రచయితగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తూ, కొత్త విషయాలను పాఠకులకు అందించడంపై దృష్టి పెట్టినట్లు తెలిపారు.

# పాక్‌లో నీటి కొరత

పాకిస్థాన్ ప్రస్తుతం తీవ్ర నీటి ఎద్దడితో అల్లాడుతోంది. ఆ దేశ వ్యవసాయ రంగం కుదేలయ్యే ప్రమాదం పొంచి ఉంది. ఈ దుస్థితిలో భారత్‌తో కాళ్ల బేరానికి పాక్ వచ్చే అవకాశాలు ఉన్నాయని అంతర్జాతీయ వ్యవహారాల పరిశీలకులు అంచనా వేస్తున్నారు. 2025లో పహల్గాం ఉగ్రదాడి అనంతరం సింధూ నదీజలాల ఒప్పందం అమలును భారత్ ఆపేసింది. ఆ ఒప్పందాన్ని పునరుద్ధరించే మాటనే భారత్ ఎత్తడం లేదు. నీటి ఎద్దడి నేపథ్యంలో పాక్ మొండివైఖరిని వీడి భారత్‌తో చర్చలకు వచ్చే సూచనలు ఉన్నాయని మాజీ బ్యూరోక్రాట్ కేబీఎస్ సింధు అంటున్నారు. ఈసారి పాక్ చర్చలకు వచ్చినప్పుడు, భారత్‌తో సరి సమాన భాగస్వామిగా కాకుండా నీటి సంక్షోభంలో ఉన్న దేశంగా వస్తుందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో పాక్‌తో కుదిరే ఏ ఒప్పందమైనా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ధ్రువీకరించదగిన చర్యలతో ముడిపడి ఉండాలని సూచించారు. 2025 సంవత్సరంలో పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం సింధూ నదీజలాల ఒప్పందం అమలును భారత్ తాత్కాలికంగా నిలిపివేసింది. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌పై ఆనాడు భారత్ తీసుకున్న ఈ చర్యపై మళ్లీ చర్చ మొదలైంది. జల భద్రత, సార్వభౌమాధికారం, దీర్ఘకాలిక వ్యూహాత్మక ప్రణాళిక అనే కీలకమైన కోణాల్లో దీనిపై ఇప్పుడు డిస్కషన్ జరుగుతోంది. పాక్‌పై తీసుకున్న ఈ చర్యను ఒక శాశ్వత జలసంబంధ, భౌగోళిక రాజకీయ ప్రయోజనంగా భారత్ మార్చుకోవాలని అంతర్జాతీయ వ్యవహారాల పరిశీలకులు సూచిస్తున్నారు.

**అది అవివేకమైన ఉదారతా చర్య**

1960లో భారత్- పాక్ మధ్య కుదిరిన సింధూ నదీజలాల ఒప్పందాన్ని ఒక అసాధారణమైన, అవివేకమైన ఉదారతా చర్యగా మాజీ బ్యూరోక్రాట్ కేబీఎస్ సింధు అభివర్ణించారు. సద్భావనతో మెలుగుతుందనే అంచనాలతో ఆనాడు సింధూ నదీజలాల్లో మెజారిటీ వాటాను పాకిస్థాన్‌కు భారత్ వదులుకుందని ఆయన తెలిపారు. నాగరిక, అంతర్రాష్ట్ర సంబంధాల నిబంధనలకు పాక్ కట్టుబడి ఉంటుందా ఉండదా అనే దానిపై ఈ ఒప్పందం మనుగడ ఆధారపడి ఉందన్నారు. అయితే ఈ ఒప్పందం యథాతథంగా మాత్రం కొనసాగలేదని కేబీఎస్ సింధు అభిప్రాయపడ్డారు.

**నదీజలాల పంపిణీలో అసమతుల్యత దిగ్భ్రాంతికరం**

"సింధూ నదీజలాల ఒప్పందం ఫలితంగా ఈ బేసిన్ పరిధిలోని మొత్తం నీటి ప్రవాహంలో దాదాపు 80 శాతం పాక్‌కు లభించింది. ఆనాడు ఇంత అసమతుల్యంగా నదీజలాల పంపిణీ జరగడం దిగ్భ్రాంతి కలిగించే అంశం. సింధూ నదికి ఎగువన ఉన్న దేశం అయినప్పటికీ భారతదేశం స్వచ్ఛందంగా తనను తాను తక్కువ నీటి వాటాకు పరిమితం చేసుకుంది. ఫలితంగా దిగువన ఉన్న పాకిస్థాన్ ఈ నదీజలాల కేటాయింపుతో ప్రయోజనాన్ని పొందింది. సింధూ నదీజలాల ఒప్పందం అమలును నిలిపివేసే చర్యను ఎన్నడో తీసుకొని ఉండాల్సింది. కానీ ఎట్టకేలకు 2025లో తీసుకున్నారు. ఈ చర్య చట్టపరంగానూ సమర్థనీయమైందే. ఎందుకంటే పాకిస్థాన్ చాలా దశాబ్దాలుగా సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ అంతర్జాతీయ చట్టాలను అపహాస్యం చేస్తోంది. ఉగ్రవాదులను ఎగుమతి చేసే పనిని చేస్తున్న పాకిస్థాన్‌కు భారత్ తగిన శాస్తి చేసింది. పాక్ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు దన్నుగా నిలుస్తున్న సింధూ నదీజలాల ఒప్పందాన్ని భారత్ నిలుపుదల చేయడం సరైన చర్యే. ఆ ఒప్పందాన్ని కొనసాగించాల్సిన అవసరం భారత్‌కు చట్టపరంగా కానీ, మనస్సాక్షి పరంగా కానీ లేనే లేదు" అని సేవియర్స్ మ్యాగజైన్‌లో రాసిన విశ్లేషణలో కేబీఎస్ సింధు ప్రస్తావించారు.

**నీటి హక్కుల వినియోగంలో భారత్ వెనుకంజ**

"దేశ సరిహద్దు ప్రాంతాల్లో భారత్ తన నీటి హక్కులను సక్రమంగా వినియోగించుకోవడం లేదు. రంజిత్ సాగర్ డ్యామ్, షాహ్‌పూర్ కండి డ్యామ్ వంటి ప్రాజెక్టుల నిర్మాణ పనులు దశాబ్దాల తరబడి ఆలస్యమయ్యాయి. దీంతో గణనీయమైన పరిమాణంలో నదుల నీరు పాక్‌లోకి ప్రవహించింది. ఓ వైపు భారత్‌లోని పంజాబ్‌లో భూగర్భ జలమట్టాలు తగ్గుతున్నాయి. మరోవైపు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణ పనుల్లో జాప్యం వల్ల ప్రతి ఏడాది భారతదేశానికి చెందిన రావి నది జలాల్లో దాదాపు 26.136 టీఎంసీల నీరు పాక్‌లోకి చేరుతోంది. సింధూ నదీజలాల ఒప్పందం ప్రకారం పరిమిత నిల్వ, జలవిద్యుత్ అభివృద్ధికి మాత్రమే అనుమతి ఉన్న పశ్చిమ నదుల విషయంలోనూ భారతదేశం వెనుకబడింది. 156.82 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో ప్రాజెక్టులను నిర్మించుకోవడానికి మన దేశానికి అనుమతి ఉంది. అయినప్పటికీ చాలా తక్కువ మోతాదులోనే నదుల నీటిని మనం నిల్వ చేసుకోగలుగుతున్నాం. ఇక 18 గిగావాట్లకుపైగా ఉన్న జలవిద్యుత్ సామర్థ్యాన్ని సైతాన్ని భారత్ అందిపుచ్చుకో లేకపోతోంది" అని కేబీఎస్ సింధు పేర్కొన్నారు.

**పంజాబ్‌లో జల సంక్షోభం**

"భారత్‌లోని కిషన్‌గంగా, రాటిల్ జలవిద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణాలపై పాకిస్థాన్ రాద్ధాంతం చేస్తోంది. అవి సింధూ నదీ జలాల ఒప్పందానికి అనుగుణంగా లేవని వాదిస్తోంది. ఈ అభ్యంతరాలు, మధ్యవర్తిత్వ విచారణల వల్ల భారత్ చేపట్టిన పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పనుల్లో జాప్యం జరుగుతోంది. అంతర్జాతీయ నిబంధనలు అనేవి జాతీయ ప్రయోజనాల ప్రాతిపదికనే రూపుదిద్దుకుంటాయి. ఈ లెక్కన భారత్ చర్యలు సరైనవే. ప్రపంచ దేశాలు తమ సార్వభౌమ మనుగడ కోసం, జాతీయ ప్రయోజనాల కోసం ఒప్పందాలను పక్కన పెట్టొచ్చు. ప్రస్తుతం పంజాబ్‌లో భూగర్భ జల మట్టాలు తగ్గుతున్నాయి. ఇది భారత వ్యవసాయ రంగానికి, జాతీయ భద్రతకు సవాలు లాంటి అంశం. దీనివల్ల సామాజిక అస్థిరత, ఆర్థిక అవాంతరాలు ఏర్పడొచ్చు. ఈ సమస్య పరిష్కారం కోసం పశ్చిమ నదుల నుంచి ఉత్తర భారత రాష్ట్రాలకు నీటిని మళ్లించేందుకు భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను చేపట్టొచ్చు. మార్హు టన్నెల్ మీదుగా చీనాబ్-రావి డైవర్షన్ జల ప్రాజెక్టును నిర్మించొచ్చు. దీనివల్ల ఉత్తరాది రాష్ట్రాలకు జలభద్రత లభిస్తుంది. బుర్సార్, సవాల్‌కోట్ వంటి ప్రధాన జలాశయ ఆనకట్టలను నిర్మించాలి. జీలం, బియాస్ నదులను కలిపే అంతర్-బేసిన్ బదిలీ వ్యవస్థల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి. ఈ ప్రాజెక్టులను పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించాలి. వీటిని జాతీయ భద్రతా ప్రాధాన్యతలుగా పరిగణించి వేగవంతమైన అనుమతులను మంజూరు చేయాలి" అని కేబీఎస్ సింధు ప్రతిపాదించారు.

## మోదీ, మమత ఇద్దరూ ఒక్కటే

దేశంలో రెండు సిద్ధాంతాల మధ్య పోరాటం జరుగుతోందని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. ఒకవైపు కాంగ్రెస్ ఐకమత్యం, సోదరభావం ఉంటే, మరోవైపు బీజేపీ విద్వేషం ఉందన్నారు. బంగాల్‌లోని హూగ్లీ జిల్లాలో రాహుల్‌గాంధీ రెండోవిడత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ, బంగాల్ సీఎం మమతాబెనర్జీపై తీవ్ర ఆరోపణలు చేశారు. మోదీ, మమత ఇద్దరూ ఒకటేనని, వారు ధనవంతులకే సాయం చేస్తున్నారని రాహుల్ విమర్శించారు. వారికి అధికారమే ముఖ్యమని, పేదల కోసం పనిచేయడం కాదని ఆరోపించారు. ఇద్దరూ అధికారం కోసం ఆరాటపడుతూ దేశ సంపదను ధనికులకు దోచిపెడుతున్నారని ఆయన ఆరోపించారు. తన చర్యలతో మమతాబెనర్జి బెంగాల్‌ను నాశనం చేస్తే.. మోదీ దేశాన్ని నాశనం చేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్నది ఎన్నికల పోరాటం కాదని, సిద్ధాంతాల పోరాటమని అన్నారు. ఒకవైపు కాంగ్రెస్ ఐక్యత, సౌభ్రాతృత్వం.. మరోవైపు బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌ల ద్వేషం, హింస మధ్య పోరాటం జరుగుతోందని న్నారు. హుగ్లీ జిల్లాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ రాహుల్‌గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ భక్తుడిని అని చెప్పుకుంటూ ప్రధాని మోదీ దేశాన్ని అమ్ముకుంటున్నారని రాహుల్‌గాంధీ మండిపడ్డారు. ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో ద్వేషాన్ని, భయాన్ని వ్యాపింపజేస్తారన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాలకు అన్ని రాష్ట్రాలు లోబడి ఉండాలని బీజేపీ ప్రయత్నిస్తోందన్నారు. ఆ పార్టీ పేదల గురించి ఎప్పుడూ ఆలోచించలేదని, ధనికుల లబ్ధి కోసమే పని చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో సామాన్యుల పురోభివృద్ధి కోసం తీసుకొచ్చిన మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి అస్తవ్యస్తం చేస్తోందని అన్నారు.

## మణిపూర్‌లో మళ్లీ ఉద్రిక్తత



ఇంఫాల్: మణిపూర్‌లో మళ్లీ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. సీఎం నివాసం వద్దకు ర్యాలీ గా వెళ్లేందుకు నిరసకారులు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో పోలీసులతో ఘర్షణ జరుగడంతో బాష్పవాయు ప్రయోగించారు. ఏప్రిల్ 7న బిష్ణుపూర్ జిల్లాలో ఒక వ్యక్తి ఇంటిపై మోర్టార్ దాడి జరిగినట్లు అనుమానిస్తున్నారు. ఈ దాడిలో ఇద్దరు చిన్న పిల్లలు మరణించగా, వారి తల్లి తీవ్రంగా గాయపడింది. దీంతో మణిపూర్‌లో మళ్లీ ఉద్రిక్తతలు తలెత్తాయి. కాగా, శనివారం ఇంఫాల్‌లో మణిపూర్ సమగ్రతా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆరు కీలక డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించడానికి సీఎం యుమ్నం ఖేమ్‌చంద్ సింగ్ నివాసం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా నిరసనకారులు, భద్రతా దళాల మధ్య ఘర్షణలు చెలరేగాయి. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ నేపథ్యంలో నిరసనకారులను చెదరగొట్టడానికి భద్రతా దళాలు బాష్పవాయువును ప్రయోగించారు. గాయపడిన వారిని హాస్పిటల్‌కు తరలించారు.

## హోంమంత్రి వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేవిగా ఉన్నాయి



పశ్చిమబెంగాల్‌లో హింసను ప్రేరేపించే వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై తాము చట్టపరమైన చర్యలు తీసుకోబోతున్నామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతాబెనర్జి అన్నారు. కేంద్ర హోంమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి అలాంటి వ్యాఖ్యలు చేయడం కరెక్ట్ కాదని ఆమె అన్నారు. హోంమంత్రి వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేవిగా ఉన్నాయని విమర్శించారు. అలాంటి వ్యాఖ్యలతో బెంగాల్‌లో గెలువాలనుకుంటే ఎప్పటికీ గెలువలేరని స్పష్టంచేశారు. బెంగాల్ ప్రజలు అలాంటి వ్యాఖ్యలను ఏమాత్రం అంగీకరించరని చెప్పారు. హుగ్లీలో జరిగిన ఎన్నికల ప్రచారసభలో మమతాబెనర్జి ప్రసంగించారు. ఈ సందర్భంగా శుక్రవారం కేంద్రహోంమంత్రి చేసిన వ్యాఖ్యలపై ఆమె మండిపడ్డారు. శుక్రవారం ఎన్నికల ప్రచార సభలో కేంద్ర హోంమంత్రి మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల తర్వాత బెంగాల్‌లోని టీఎంసీ గూండాలను తలకిందులుగా వేలాడదీస్తామని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను మమత తీవ్రంగా తప్పుపట్టారు. ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా పశ్చిమ బెంగాల్‌లోని మొత్తం 294 అసెంబ్లీ స్థానాలకు రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ 23న తొలి విడత ఎన్నికల పోలింగ్ పూర్తయ్యింది. ఏప్రిల్ 29న రెండో విడత పోలింగ్ జరుగనుంది. మే 4న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. బెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ మధ్యనే ప్రధాన పోటీ నెలకొంది. గతంలో దశాబ్దాల తరబడి బెంగాల్‌ను ఏలిన వామపక్షాలు ఇప్పుడు నామమాత్ర పార్టీలుగా మారిపోయాయి.

## రూమ్‌కు ఫియాన్సీ వస్తోందని.. ఆ డ్రగ్స్ తీసుకున్నాడు.. కానీ ఓవర్‌డోస్‌తో మృతి

**న్యూఢిల్లీ:** లైంగిక సామర్థ్యాన్ని పెంచే డ్రగ్స్ తీసుకుని.. గురుగ్రామ్‌లోని తన ఫ్లాట్‌లో 29 ఏళ్ల వ్యక్తి మృతిచెందినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సెక్టార్ 53లో ఉన్న పీజీ ఫ్లాట్‌లో అతని మృతదేహాన్ని గుర్తించారు. లైంగిక సామర్థ్యాన్ని రెట్టింపు చేసే కొన్ని మందులను రూమ్‌లో గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం.. బాధిత వ్యక్తిని రోహిత్ లాల్‌గా గుర్తించారు. అతని స్వస్థలం నాగపూర్. క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆఫీసులో అతను పనిచేస్తున్నాడు. గురుగ్రామ్‌లోని ఓ రెంట్ ఇంట్లో ఉంటున్నాడు. పోస్టుమార్టమ్ నిర్వహించిన తర్వాత అతని మృతదేహాన్ని ఫ్యామిలీకి అప్పగించారు. అయితే గురువారం ఉదయం లాల్‌తో పనిచేసే వ్యక్తి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో విషయం వెలుగులోకి వచ్చింది. సహచర ఉద్యోగి ప్రకారం.. ఇద్దరూ ప్రతి రోజు కలిసి ఉద్యోగానికి వెళ్తుంటారు. కానీ ఘటన జరిగిన రోజు లాల్ ఫోన్ ఎత్తలేదు. అతని రూమ్‌డోర్ కూడా ఓపెన్ చేయలేదని చెప్పాడు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. వాళ్లు ఆ డోరు తీశారు. బెడ్‌పై లాల్ మృతదేహాన్ని గుర్తించారు. రూమ్ నుంచి మెడిసిన్స్, హెల్త్ సప్లిమెంట్లను కూడా రికవరీ చేశారు. తన కాబోయే భార్యను రూమ్‌కు ఇన్వైట్ చేశారని, కానీ ఫియాన్సీ వచ్చేలోపే అతను చనిపోయినట్లు సీనియర్ పోలీసు అధికారి తెలిపారు.

# బీఆర్ఎస్ తెలంగాణ ఆత్మను కోల్పోయింది

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఆత్మను పూర్తిగా కోల్పోవడం వల్లే తాను కొత్త పార్టీ పెట్టాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. ఉద్యమ నాయకుడైన కేసీఆర్ అభివృద్ధి రథం గాడి తప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జరిగిన కొన్ని తప్పుల్లో భాగస్వామినేనని అంగీకరిస్తూ, ఇప్పుడు ఆ తప్పులను సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు.

"ప్రస్తుతం ఉన్న కేసీఆర్ ఒకప్పటి కేసీఆర్ కాదు. ఆయన 'మర మనిషి'గా మారిపోయారు, మన మనిషి కాదు. ఆయన గుంట నక్కల చేతిలో ఖైదీగా మారారు" అంటూ కవిత తన తండ్రిపై సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ప్రజలు కష్టాల్లో ఉంటే కేసీఆర్ పట్టించుకోవడం లేదని, అధికారం ముందు మమకారం తగ్గిపోయిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని తాను హెచ్చరించినా, తనను పక్కనపెట్టి 'పందికొక్కులను' అందలం ఎక్కించారని మండిపడ్డారు. తనను పార్టీ నుంచి సస్పెండ్ చేసి మంచి పని చేశారని, ఇప్పుడు తన రాష్ట్రం కోసం స్వేచ్ఛగా పోరాడతానని అన్నారు.

సామాజిక తెలంగాణ సాధనే తమ పార్టీ లక్ష్యమని కవిత ప్రకటించారు. రాష్ట్రంలోని మూడున్నర కోట్ల మందికి 'అమ్మ'గా మారి సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం తాము ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని, రెండేళ్లలో కచ్చితంగా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. తాను తెలంగాణకు ముఖ్యమంత్రిని అవుతానని స్పష్టం చేశారు. పార్టీ ప్రకటనకు ముందు కవిత తన బంజారాహిల్స్ నివాసంలో సర్వమత ప్రార్థనలు చేసి, గన్ పార్కులోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు.

**కేసీఆర్ ఒక మర మనిషి అంటూ ఘాటు వ్యాఖ్యలు**

తెలంగాణ రాజకీయ యవనికపై ఒక భారీ విస్ఫోటనం సంభవించింది. బీఆర్ఎస్ పార్టీకి కొంత కాలం క్రితం రాజీనామా చేసిన కల్వకుంట్ల కవిత, తెలంగాణ రాజకీయాల్లో తన ప్రయాణాన్ని అధికారికంగా ప్రారంభించారు. తన తండ్రి కేసీఆర్ పైనే తిరుగుబాటు జెండా ఎగురవేసి సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్ వేదికగా జనసముద్రం సాక్షిగా ఆమె తన కొత్త పార్టీ 'తెలంగాణ రాష్ట్ర సేన' (౧=రా) పేరును ప్రకటించి, రాజకీయ వర్గాలను ఆశ్చర్యంలో ముంచెత్తారు. ఈ బహిరంగ సభలో బీఆర్ఎస్ ను కవిత పూర్తిగా టార్గెట్ చేశారు. కేసీఆర్ నేతృత్వంలోని ఉద్యమ రథం దారితప్పిందని, సామాజిక తెలంగాణ రథచక్రం ఎక్కడో విరిగి ముక్కలైందని ఆమె ఆరోపించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చి 12 ఏళ్లయినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి కేసీఆర్ ను ఉద్దేశించి కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు.. "కేసీఆర్ గారు ఇప్పుడు మన మనిషి కాదు.. ఆయనో మరమనిషి. ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఆయన బయటకు రారు. తెలంగాణ ఆత్మను బీఆర్ఎస్ పూర్తిగా కోల్పోయింది" అని కవిత అన్నారు. ప్రజలకు ఏ చిన్ని కష్టం వచ్చినా ఆనాటి




కేసీఆర్ బయటకు వచ్చేవారని... ఈనాటి కేసీఆర్ ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గతంలో చేనేత కార్మికులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్న సమయంలో వారి కోసం కేసీఆర్ జోలె పట్టిన సందర్భాన్ని కవిత ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేసీఆర్ లో మార్పు వస్తుందేమోనని తాను చాలా కాలంగా ఎదురు చూశానని... ఆయనలో మార్పు రాకపోగా, తననే పార్టీ నుంచి సస్పెండ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఆత్మను కాపాడేందుకే తాను కొత్త పార్టీ పెట్టానని చెప్పారు.

**'పాంచజన్యం' శంఖం పూరించిన కవిత**

1. ఉచిత విద్య :
రూపాయి భారం పడకుండా ఎంతవరకైనా ఉచిత విద్య బాధ్యత తీసుకుంటాం
2. ఉచిత వైద్యం :
ఏ వ్యాధి వచ్చినా ఒక్క రూపాయి ఖర్చు కాకుండా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుంది
3. రైతే రాజు :
రైతే రాజు నినాదంతో ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రత్యేక అధికారి సేవలు
4. ఉపాధి :
యువతకు బ్యాంకులతో సంబంధం లేకుండా రూ.20 కోట్ల వరకు ఆర్థిక సాయం
యూత్ ఎంపవర్‌మెంట్ గ్రూపుల ఏర్పాటు
ప్రభుత్వం వచ్చాక తొలి ఏడాది ఒకేసారి 4 లక్షల ఉద్యోగాల భర్తీ
2014 జూన్ 2 కటాఫ్‌తో ఉద్యమకారులకు లక్ష ఉద్యోగాలు
ఉద్యమకారులకు సూపర్ న్యూమరరీ పోస్టులు
5. సామాజిక తెలంగాణ :
బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళలకు న్యాయం
బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల కోసం పోరాటం

ఉద్యమం నుంచి సస్పెండ్ వరకు

తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేసిన కవిత, తెలంగాణ జాగృతి పేరిట వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. 2014లో నిజామాబాద్ నుంచి టీఆర్ఎస్ తరఫున లోక్‌సభకు ఎన్నికైన ఆమె, 2018లో ఓటమి పాలయ్యారు. అనంతరం రెండు దఫాలు నిజామాబాద్ స్థానిక సంస్థల కోటా నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఢిల్లీ మద్యం కేసులో అరెస్ట్, బెయిల్ తదనంతర పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు, విధానాలతో కవిత విభేదిస్తూ వస్తున్నారు. నేతలు, పార్టీపై బహిరంగ విమర్శలు చేయడంతో 2025 సెప్టెంబర్ 2న ఆమెను పార్టీ సస్పెండ్ చేసింది. ఆ మరుసటి రోజే బీఆర్ఎస్ పార్టీకి, శాసనమండలి సభ్యత్వానికి రాజీనామా చేశారు.

అన్ని వర్గాల కోసం పని చేస్తాం

జాగృతి జనం బాట పేరిట క్షేత్రస్థాయిలో పర్యటించిన కవిత, కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తామని మార్చి 27న శ్రీరామనవమి సందర్భంగా అధికారిక ప్రకటన చేశారు. సర్వోదయ, సామాజిక తెలంగాణ లక్ష్యంగా రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం ఏర్పాటైన తర్వాత అందరికీ ఫలాలు అందట్లేదని, ప్రజల ఆశయాలు నెరవేరడం లేదంటున్న కవిత, అన్ని వర్గాల కోసం పని చేస్తామని చెప్పారు. అమరవీరుల ఆశయాల సాధన కోసం పని చేస్తామని, ఉద్యమకారులను కలుపుకొని పోతామని కవిత చెప్పారు. వివిధ ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, భావ సారూప్యత కలిగిన రాజకీయ పార్టీలతో కలిసి పని చేస్తామని వెల్లడించారు.

# నేటి నుంచి జనగణన

-మొదటిపేజీ తరువాయి

సంవత్సరం ఫిబ్రవరి నుంచి వ్యక్తిగత సమాచారం సేకరిస్తామని అన్నారు. ఇళ్ల గణన కోసం బ్లాకులుగా విభజించి ఎన్యుమరేటర్లను కేటాయిస్తామని, వచ్చే నెల 11 నుంచి జూన్ 9 వరకు ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి మార్కు చేస్తారని, ప్రతి భవనంలో ఎన్ని ఇళ్లు ఉన్నాయనేది మార్కు చేస్తారని పేర్కొన్నారు.

**నివాసాల మార్కింగ్ పూర్తి అవుతుంది**

నేటి నుంచి మే 10 వరకు తెలంగాణలో సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఉంటుందన్న భారతి హోళికేరి సెల్ఫ్ ఎన్యుమరేషన్ కోసం ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేశామని తెలిపారు. ంవ.ఏవఅంబం.స్త్రశీజ.అఅ పోర్టల్‌లో సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు వీలు కల్పించామని, 15 రోజులపాటు సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమం ఉంటుందన్నారు. మొదటిసారి డిజిటల్ రూపంలో జనాభా లెక్కల సేకరణ చేస్తున్నామని, ప్రజలు స్వతహాగా వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ 16 భాషల్లో అందుబాటులో ఉంటుందని, సమాచార భద్రతపై ఎలాంటి భయాందోళన చెందవద్దని సూచించారు. జనగణనతో పాటే కులగణన ఉంటుందని, తొలివిడతలో ఇళ్లకు సంబంధించిన వివరాల నమోదు ఉంటుందని, మే 11 నుంచి జూన్ 19 వరకు నివాసాలపై మార్కింగ్ చేస్తామని, మూడు, నాలుగు రోజుల్లో నివాసాల మార్కింగ్ పూర్తి అవుతుందని వివరించారు.

**ఎక్కడ ఉన్నా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవచ్చు**

తొలి విడత గణన, స్వీయ ధ్రువీకరణ వివరాలు వెల్లడించిన భారతి హోళికేరి సెల్ఫ్ ఎన్యుమరేషన్‌లో 33 ప్రశ్నలు ఉంటాయని తెలిపారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ తర్వాత రెండో దశలో ఎన్యుమరేటర్ ప్రతి ఇంటికీ వస్తారని అన్నారు. 33 ప్రశ్నల్లో 27 ప్రశ్నలకే ప్రజలు జవాబు ఇవ్వాల్సి ఉంటుందని, భారతి హోళికేరి మిగతా 6 ప్రశ్నలకు ఎన్యుమరేటర్ ఇంటికి వస్తే వివరాలు చెప్పాలని సూచించారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ తప్పనిసరి కాదని, ఆప్షన్ మాత్రమేనని అన్నారు. దేశంలో ఎక్కడ ఉన్నా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవచ్చని తెలిపారు.

**తొలి విడత ఇళ్ల గణన ఉంటుంది**

జనగణన కోసం 1855 నంబర్‌తో హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశామని, ఉదయం 10 నుంచి సాయంత్రం 6 వరకు హెల్ప్‌లైన్ సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు. తొలి విడతలో సెల్ఫ్ ఎన్యుమరేషన్ ద్వారా జనాభా లెక్కల సేకరణ చేస్తామని, జీహెచ్ఎంసీ కోర్ అర్బన్ పరిధిలోని వార్డుల్లో వివరాల సేకరణ చేస్తామని, జీహెచ్ఎంసీలోని 61 సర్కిళ్లలో ఛార్జ్ ఆఫీసర్లు పర్యవేక్షిస్తారని తెలిపారు. వచ్చే నెల 11 నుంచి జూన్ 19 వరకు తొలి విడత ఇళ్ల గణన ఉంటుందని వివరించారు. "రేపటి నుంచి మే 10 వరకు తెలంగాణలో సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవచ్చు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ కోసం ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేశాం. ంవ.ఏవఅంబం.స్త్రశీజ.అఅ పోర్టల్‌లో సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు వీలు కల్పించాం. 15 రోజులపాటు సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమం ఉంటుంది. మొదటిసారి డిజిటల్ రూపంలో జనాభా లెక్కలు సేకరిస్తున్నాం. ప్రజలు స్వతహాగా వివరాలు నమోదు చేసుకోవచ్చు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ 16 భాషల్లో అందుబాటులో ఉంటుంది"

# మే 1 నుంచి ప్రభుత్వ నిర్వహణలోకి రానున్న హైదరాబాద్ మెట్రో

హైదరాబాద్ మెట్రో రైలు విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మే 1 నుంచి ప్రభుత్వ నిర్వహణలోకి హైదరాబాద్ మెట్రోరైలు రానుంది. ఈమేరకు హైదరాబాద్ మెట్రో రైలు నిర్వహణకు ప్రభుత్వం కమిటీ వేసింది. సీఎస్ రామకృష్ణారావు ఛైర్మన్‌గా మెట్రోరైలు కమిటీ ఏర్పాటు చేయగా హెచ్ఎంఆర్ఎల్ నిర్వహణకు 10 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసింది. హెఎంఆర్ఎల్ ఎండీగా ఐఏఎస్ అధికారి సర్ఫరాజ్ అహ్మద్ బాధ్యతలు తీసుకోనున్నారు. హెచ్ఎంఆర్ఎల్ డైరెక్టర్లుగా జయేశ్‌రంజన్, వికాస్‌రాజ్, సందీప్ కుమార్ సుల్తానియా, శివధర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, జితేశ్ వి.పాటిల్ ఉండగా హెచ్ఎంఆర్ఎల్ జాయింట్ ఎండీగా శివేంద్రప్రతాప్ నియామకమయ్యారు.

**మెట్రో ఈక్విటీ కొనుగోలుకు రూ.13,615కోట్లు కావాలి**

ఈ నెలాఖరులోగా(ఏప్రిల్) హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు స్వాధీనానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చకచకా అడుగులు వేస్తోంది. ఈ మేరకు మొదటి దశ స్వాధీనానికి అవసరమైన టువంటి ప్రక్రియకు సంబంధించి జీవో నం.127ను మెట్రో పాలిటన్ ప్రాంతం, పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్‌రంజన్ శుక్రవారం జారీచేశారు. ఎల్అండ్‌టీకి ఉన్న 100 శాతం ఈక్విటీ వాటా కొనుగోలు చేయడం, ఐఆర్ఎఫ్‌సీ నుంచి లోన్, ఒప్పందాల అమలు, ఇతర అంశాలతోపాటు కేబినెట్ సబ్‌కమిటీ చేసిన సిఫార్సులతో హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్(హెచ్ఎంఆర్ఎల్) ఎండీ పలు ప్రతిపాదనలు చేశారు. వీటిపై గురువారం కేబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాల మేరకు తాజాగా ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.టేకోవర్‌కు సంబంధించి షేర్ పర్చేజ్ అగ్రిమెంట్, ఐఆర్ఎఫ్‌సీ నుంచి లోన్?, రాష్ట్ర ప్రభుత్వం నుంచి అండర్‌టేకింగ్ లేఖ, ప్రభుత్వ గ్యారంటీ, ఆర్‌బీఐ (రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) నుంచి డైరెక్ట్ డెబిట్ మాండేట్, రుణ టర్మ్‌షీట్, త్రైపాక్షిక ఒప్పందం, హెచ్ఎండీఏ నుంచి ఈక్విటీ నిధుల సమీకరణతోపాటు పలు అంశాలను ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మెట్రో ప్రాజెక్టు స్వాధీన ప్రక్రియను పూర్తి చేసేందుకు అవసరమైన షేర్ పర్చేజ్ అగ్రిమెంట్, త్రైపాక్షిక ఒప్పందాలపై సంతకాలు చేసేందుకు హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్(హెచ్?ఎంఆర్?ఎల్) ఎండీకి ప్రభుత్వం అనుమతిచ్చింది. రూ.13,615 కోట్ల రుణం మంజూరుకు సంబంధించి ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) టర్మ్‌షీట్‌ను సర్కారు ఆమోదించింది. లావాదేవీని పూర్తి చేసేందుకు గ్యారంటీ పత్రాలు, అండర్‌టేకింగ్ లేఖ, డెబిట్ మాండేట్‌లపై సంతకం




చేయడానికి ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి లేదా ఆయన నియమించిన అధికారికి అధికారం ప్రభుత్వం ఇచ్చింది. స్వాధీనం చేసుకునే ప్రక్రియలో భాగంగా సంబంధిత పక్షాలతో ఎల్అండ్‌టీ సంస్థ, ఐఆర్ఎఫ్‌సీ, ఐడీబీఐతో కలిసి ఎస్క్రో అకౌంట్‌లు తెరవడానికి, ఒప్పందాలు చేసుకోవడానికి అనుమతిని మంజూరు చేసింది. ప్రాజెక్టు ఈక్విటీ కోసం సుమారు రూ.1,385 కోట్లను హెచ్ఎండీఏ(హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ) ద్వారా సమీకరణకు ఆమోదించింది. మెట్రో సిబ్బంది నియామకానికి సంబంధించి ఎల్అండ్‌టీతో ఒప్పందానికి, ఇతర ఒప్పందాలు, పత్రాలపై సంతకం చేసేందుకు హెచ్ఎంఆర్ఎల్ ఎండీకి అధికారాలను అప్పగించింది. ఈక్విటీ మొత్తం రూ.2 వేల కోట్ల కంటే తక్కువగా ఉన్నందువల్ల కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) ప్రస్తావన లేకుండానే లావాదేవీని కొనసాగించేందుకు హెచ్ఎంఆర్ఎల్‌కు అనుమతి ఇచ్చింది

## మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో కేంద్ర నిర్ణయం సరైనదే

-మొదటిపేజీ తరువాయి

ఆక్షేపించారు. దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న సీట్ల కంటే 50 శాతం మేర సీట్లు పెరుగుతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బిల్లుతోనే మహిళలకు సమాన అవకాశాలు: ప్రముఖ మీడియా సంస్థ ఎకనమిక్ టైమ్స్ ముంబయిలో అందించే ప్రతిష్ఠాత్మక ఎక్స్‌లెన్స్ అవార్డుల కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు మహిళా రిజర్వేషన్ బిల్లు, జనాభా గురించి ప్రసంగించారు. మహిళలకు, పురుషులకు ఎక్కువ అవకాశాలు దక్కి ఉండేవన్న చంద్రబాబు, మహిళలు అవకాశాలు కోల్పోయారని మండిపడ్డారు. దేశంలోని మహిళలంతా గట్టిగా సంకల్పించుకుంటే ఈ బిల్లు ఎలాగైనా అమలు అవుతుందని తేల్చి చెప్పారు. పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తేనే అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయన్నారు. ప్రధాని మోదీ ప్రగతిశీల ఆలోచనలు ఉన్న నాయకుడని కొనియడారు. అంతేకాకుండా నిబంధనల్ని సరళీకృతం చేయటం, పెట్టుబడుల్ని ప్రోత్సహిస్తున్నారని వివరించారు. పెట్టుబడులకు ప్రోత్సాహం అందిస్తేనే సంపద సృష్టి జరుగుతుందన్నారు. జనాభా ఉన్న దేశాలే సంపన్న దేశాలు: దాదాపు 3 దశాబ్దాల క్రితం జనాభా నియంత్రణను గట్టిగా అమలు చేశామని, ఇప్పుడు జనాభా కొరతను ఎదుర్కొంటున్నామని సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జనాభా నిర్వహణ ప్రక్రియను చేపట్టాలనే పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ రూపొందించామని సీఎం తెలిపారు. డబ్బులు ఉంటే పరిశ్రమలు, ప్రాజెక్టులు పెట్టవచ్చునన్న చంద్రబాబు, భవిష్యత్తులో జనాభాను సాధించలేమని వ్యాఖ్యానించారు. భారత ఫెర్టిలిటీ రేటు 1.9, ఏపీలో అది 1.5 మాత్రమే ఉందని అందుకే ఈ కార్యక్రమం చేపట్టామని వెల్లడించారు. భవిష్యత్తులో జనాభా ఉన్న దేశాలే అత్యంత సంపన్న దేశాలుగా మారతాయని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే ఏపీలో పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీని తీసుకువచ్చి, అమలు చేయాలని నిర్ణయించామని, ఎకనామిక్ టైమ్స్ ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబుకు బిజినెస్ రిఫార్మర్ అవార్డు: అదే విధంగా టైమ్స్ బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు రావడంపై సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ అవార్డు ద్వారా ఏపీకి మరికొన్ని పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఏపీలో అనుమతుల వేగాన్ని పారిశ్రామికవేత్తలు గుర్తించాలని కోరుతున్నానన్నారు. వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఏపీలో విస్తృత అవకాశాలున్నాయని పేర్కొన్నారు. దేశంలో సంస్కరణలు అమలవుతున్నాయి, ఆర్థిక వ్యవస్థ మెరుగుపడిందని సీఎం వివరించారు. పెట్టుబడులకు కూడా ఇది మెరుగైన సమయమన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్‌తో సుపరిపాలన సాధ్యమని తెలియజేశారు. ఏఐ డాక్టర్, ఏఐ ట్యూటర్, ఏఐ అగ్రానమి సేవలు అందిస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు.

## అజారుద్దీన్, కోదండరామ్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలకు లైన్‌క్లియర్

-మొదటిపేజీ తరువాయి

మైనార్టీ సంక్షేమ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నెల 30వ తేదీతో ఆయనకు ఆరునెలల గడువు ముగియనుంది ఆయన మంత్రిగా కొనసాగాలంటే ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచి ఆరునెలలలోపు శాసనసభ లేదా శాసనమండలిలో సభ్యుడిగా ప్రాతినిధ్యం వహించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇటీవల సీఎం లోక్?భవన్?లో గవర్నత్‌లో ప్రత్యేక సమావేశమైన విషయం తెలిసిందే. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరామ్?, అజారుద్దీన్ పేర్లను రాష్ట్ర మంత్రివర్గం ఇదివరకే ఆమోదించి పంపగా దస్త్రం లోక్?భవన్?లో పెండింగ్?లో ఉంది. ఇదే విషయంపై ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, అడ్వొకేట్? జనరల్? ఎ.సుదర్శన్‌రెడ్డి గవర్నర్‌ను కలిసి వివరించిన విషయం తెలిసిందే.

**గవర్నర్ ఆమోదంతో లైన్ క్లియర్**

అయితే ఈ సమావేశానికి ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కాలిసి గవర్నర్ శుక్లాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక భేటీ నిర్వహించడంతో ప్రాదాన్యత సంతరించుకుంది. అయితే గవర్నర్ వెంటనే తమ ఆమోదం తెలుపుతారా అదనపు సమాచారం కావాలని ప్రభుత్వాన్ని కోరతారా? అనే సందేహాలు ఉండేవి. చివరిగా గవర్నర్ ఆమోదంతో అందరి సందేహాలు తొలగిపోయాయి.

**అసలేం జరిగిందంటే ?**

అయితే తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్ 2024 ఆగస్టు 16న ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేశారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆయనతో ప్రమాణం చేయించారు. ఆయన గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టారు.

**గతంలో సుప్రీం కోర్టు వ్యాఖ్యలు**

అయితే ఆయనను ఎమ్మెల్సీగా నియమిస్తూ తెలంగాణ గవర్నర్ తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఆయనను ఎమ్మెల్సీగా నియమిస్తూ 2024 జనవరి 27న జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్‌ను రాష్ట్ర హైకోర్టు అప్పట్లో కొట్టివేసింది. ఆ ఉత్తర్వులను ఆయన సుప్రీం కోర్టులో సవాల్ చేయలేదని, అందువల్ల 2024 ఆగస్టు 14న సుప్రీం కోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వుల కారణంగా ప్రయోజనం పొందే అర్హత వారికి లేదని ధర్మాసనం స్పష్టం చేసింది.

**వాటిని పరిగణలోకి తీసుకుని మధ్యంతర ఉత్తర్వులు**

నాడు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసే సమయంలో కొంత పొరపడ్డామని, గవర్నర్? ఇకమీదట ఏదైనా కొత్త నియామకాలు చేపడితే అవి కోర్టు తుదితీర్పునకు లోబడి ఉంటాయని చెప్పడం తమ ఉద్దేశం అని తెలిపింది. తప్పితే, ఇదివరకే చేసిన సిఫార్సులను అమలు చేయడం కాదని పేర్కొంది. అందువల్ల హైకోర్టు తీర్పును సవాల్? చేస్తూ దాఖలైన పిటిషన్లను పరిగణనలోకి తీసుకుని మధ్యంతర ఉర్వులను సవరిస్తున్నట్లు ప్రకటించింది.

**సుదీర్ఘ నిరీక్షణ అనంతంలిం గవర్నర్ ఆమోదం**

తర్వత 2025 ఆగస్టు 30న రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఎమ్మెల్సీ స్థానాలను భర్తీ చేసే ప్రక్రియను చేపట్టింది. దీనిలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం కోదండరామ్, మహమ్మద్ అజారుద్దీన్ పేరును గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా సిఫార్సు చేసింది. సుదీర్ఘ నిరీక్షణ అనంతరం రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వీరి నియామక ఫైళ్లపై సంతకం చేశారు. ఎట్టకేలకు గవర్నర్ ఆమోదముద్ర పడటంతో ఎమ్మెల్సీల నామినేషన్‌పై నేడో, రేపో గెజిట్ నోటిఫికేషన్లు విడుదల కానున్నాయి. సోమవారం కోదండరామ్, అజారుద్దీన్ ఎమ్మెల్సీలుగా ప్రమాణం చేసే అవకాశం ఉంది.

## ఆర్టీసీ విలీన ప్రక్రియ పూర్తి చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

వల్లనో ఆర్టీసీ ఉద్యోగులు సమ్మెకు దిగారన్న పొన్న ప్రభాకర్? అంత పెద్ద వ్యవస్థపై నిర్ణయాన్ని కొన్ని గంటల్లో తీసుకునేది కాదని అన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అంశాలపై నిర్ణయం తీసుకున్నామని, విలీనంపై విధివిధానాల కోసం ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు. ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికలు నిర్వహిస్తామని, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఆర్టీసీ అధికారులతో చర్చించి విలీన ప్రక్రియ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

**సిబ్బందిని వేధిస్తే ఊరుకోం**

ఆర్టీసీ డ్రైవర్ శంకర్‌గౌడ్ మృతి విషయంలో కొన్ని పార్టీలు శవరాజకీయం చేశాయని మంత్రి విమర్శించారు. గత ప్రభుత్వం చర్చలకు తావులేకుండా నిరంకుశంగా వెళ్లారని ఆరోపించారు. ఈ ప్రభుత్వం మాత్రం చర్చలు జరిపి సానుకూలంగా స్పందించిందని కొనియాడారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి వెళ్లిపోయిందని, కార్మికులు అడిగినంత ఇవ్వాలని తమకు ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితి వల్ల ఇవ్వలేని పరిస్థితి అని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని మరోసారి స్పష్టం చేశారు. ఆర్టీసీ సిబ్బందిని పైఅధికారులు వేధిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

**తెలంగాణ ఆర్టీసీ నంబర్ వన్‌గా ఉండాలి**

రవాణా శాఖ మంత్రిగా ఆర్టీసీలో అనేక సంస్కరణలు తీసుకురావడానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి అనేక ప్రయత్నాలు చేస్తున్నామని పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీలో ప్రయాణించే పేద ప్రజలకు సౌకర్యంగా ఉండాలని, ఆర్టీసీ కార్మీకులు కూడా పేదవారని, వారి సమస్యలు కూడా పరిష్కారం కావాలని తెలిపారు. ఈ రెండు కలయిక ద్వారా సంస్థ అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు.

# ప్రతి విద్యార్థి చట్టాల పై అవగాహన కలిగి ఉండాలి

## :మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. మంజుల







**గుంతకల్లు ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్క విద్యార్థి చట్టంపై అవగాహన కలిగి ఉండాలని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ మరియు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జి. మంజుల విద్యార్థులకు తెలిపారు. శనివారం స్థానిక ఎస్కెపి ప్రభుత్వా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో రాజనీతి శాస్త్రం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డా. ఎ .లక్ష్మయ్య అధ్యక్షతన లీగల్ లిటరసీ అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంతకల్లు జ్యూడిషియ ల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ మరియు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.మంజుల విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి చట్టంపై అవగాహన కలిగి ఉండి, తాము చేసే పనులు చట్టానికి లోపలి ఉన్నవా, లేదా చట్టాన్ని అత్రి కమిస్తున్నవా అనేది గమనిం చాలని సూచించడం జరిగింది. అలాగే తన దైనందిన జీవితంలో ఏవైనా చట్టపరమైన సమస్యలు వస్తే లీగల్‌గా ఎలా ముందుకు వెళ్లాలో సూచించడం జరిగింది. బి కృష్ణారెడ్డి మరియు నాగరాజు అడ్వకేట్, గుంతకల్లు వారు విశిష్ట అతిథులుగా విచ్చేసి విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ డా. లక్ష్మయ్య తమ ప్రారంభో పన్యాసంలో కళాశాల పొలిటి కల్ సైన్స్ డిపార్ట్మెంట్ వారు ఇలాంటి అద్భుతమైన కార్యక్ర మాన్ని నిర్వహించడం పట్ల తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య మరియు విశిష్ట అతిథులు సూచించిన ముఖ్యమైన విషయాలను తమదైన జీవితంలో పాటిస్తూ చట్టానికి లోబడి జీవనాన్ని కొనసాగించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సమన్వయక ర్తగా ఎస్ దేవి చైతన్య, పొలిటికల్ సైన్స్ అధ్యాపకు రాలు వ్యవహరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రవిశంకర్ శర్మ, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ బి.జమీల బీబీ , డబ్ల్యూ ఈ సి కోఆర్డినేటర్ బి. వాణి శ్రీ, చరిత్ర అధ్యాపకులు డా. కే గోపి నాయక్, కె. రాజశేఖర్ ఇతర అధ్యాపకులు అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మలేరియా రహిత సమాజం కోసం కృషి చేస్తాం

డి ఐ ఓ ప్రవీణ్ కుమార్



**ప్రజా జ్యోతి, చెన్నూరు, ఏప్రిల్ 25** మలేరియా రహిత సమాజ కలిసి కృషి చేస్తామని డి ఐ ఓ డాక్టర్, ప్రవీణ్ కుమార్, పీహెచ్సీ వైద్యాధికారి వినయ్ కుమార్ రెడ్డిలు అన్నారు శనివారం ప్రవీణ్ మలేరియా దినోత్సవ సందర్భంగా పిహెచ్సి ఏర్పడిన అవగాహన ర్యాలీలో వారు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మలేరియా వ్యాధి నివారణ పై అవగాహన కలిగి ఉండాలని వారన్నారు, పరిష్కారం శుభ్రంగా ఉంచుకున్నట్లైతే పరిపూర్ణమైన ఆరోగ్యం పొందవచ్చునని వారు తెలిపారు ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా చూడాలని అన్నారు అలాగే దోమల నుండి రక్షణ పొందేందుకు దోమల తెరలు వాడాలని సూచించారు. మలేరియా పాజిటివ్ కొంచెం ఉందని అన్నారు. వ్యాధి సోకిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకోవాలని వారు సలహా మేరకు చికిత్స పొందాలని వివరించారు. ఆరోగ్య సిబ్బంది చెప్పే సూచనలను పద్ధతులు పాటించి మలేరియా వ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు, అనంతరం మలేరియాను తరిమికొడదాం నివారణ మన చేతుల్లోనే వినాధులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వరలక్ష్మి దేవి, హెచ్ ఎస్ సుబ్బరామయ్య ఎం పి హెచ్ ఓ వెంకటసుబ్బయ్య, లక్ష్మీదేవి, నరసయ్య, వెంకట్ రెడ్డి, ప్రసాదు ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు

## రెండేళ్లలో మళ్లీ మన ప్రభుత్వం వస్తుంది.. రైతులతో కేటీఆర్



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనలో భాగంగా సిరిసిల్ల నియోజకవర్గంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ధాన్యం రాశుల వద్ద ఆగి రైతులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రభుత్వం వడ్లు కొంటే మద్దతు ధర, బోనస్ ఇవ్వాల్సి వస్తుందని కొనటం లేదని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో నెల రోజుల నుంచి కొనుగోలు కేంద్రాలకు వడ్లు తీసుకొస్తే ఇప్పటివరకు ఒక్క గింజ కొన్న పాపానపోలేదని..రైస్ మిల్ కేటాయించపోతే ఎవరు కొనాలి..? ఎలా తూకం వేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దళారులకు అప్పగిస్తే వాళ్లు ఇంత కమిషన్ ఇస్తారు.. అందుకే కొనకుండా వదిలేశారన్నారు. . రైతుబంధు అని చెప్పి అది కూడా ఇవ్వడం లేదు. సిరిసిల్లలో అధికారులను అడిగితే 1000 క్వింటాళ్లు కూడా వడ్లు కొనలేదని అంటున్నారు. అకాల వర్షం వచ్చి ధాన్యం తడిసిపోయి పాడైపోతుందని రైతులు టార్పిలిన్ కవర్లు కొని కప్పుకుంటున్నారు. ఇంత దౌర్భాగ్యమైన ప్రభుత్వం ఎక్కడా చూడలేదని కేటీఆర్ మండిపడ్డారు. రైతుల ధాన్యం కొనుగోలు చేయాలి.. లేదంటే మేము రోడ్డెక్కుతామని కేటీఆర్ రైతులకు భరోసానిచ్చారు. రెండేళ్లలో మళ్లీ మన ప్రభుత్వం వస్తుంది.. ఆ తర్వాత రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని కేటీఆర్ పునరుద్ఘాటించారు.

## పామ్ ఆయిల్ తోటల సాగుపై దృష్టి సారించాలి.. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**జూలపల్లి :** దీర్ఘకాలికంగా ఆదాయాన్నిచ్చే పామాయిల్ తోటల పెంపకంపై రైతులు దృష్టి సారించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం చీమలపేట, నాగుల పల్లి, పెద్దాపూర్, తేలుకుంట, జూలపల్లి, కోనరావుపేట గ్రామాల్లో శనివారం మక్క, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంటల మార్పిడీకి శ్రీకారం చుట్టి అధిక దిగుబడులు సాధించాలని పేర్కొన్నారు. రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వినియోగించాలని సూచించారు. కాగా మండల కేంద్రంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు.

# జిపిఎల్ కంపెనీ దృష్టికి పొగాకు సాగు రైతుల గోడు

సానుకూలంగా స్పందించిన ప్రతినిధులు

వచ్చే వారం గౌరీదేవిపేటలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు

చొరవ చూపిన వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, టీడీపీ నేతలు



**ఎటపాక, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** పొగాకు సాగు చేసిన రైతుల సమస్యల పరిష్కారానికి జిపిఎల్ కంపెనీ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. శనివారం వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, సొసైటీ చైర్మన్ రాజేష్‌లతో కలిసి వి.ఆర్.పురంలోని పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు రమేష్ రాజు, వీరారెడ్డిలను కలిసి ఎటపాక మండల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారికి కూలంకషంగా వివరించారు.

**రవాణా కష్టాలు తీర్చాలి..**

ఎటపాక మండలం నుండి వి.ఆర్.పురం వరకు పొగాకు బేళ్లను తరలించడం రైతులకు భారంగా మారిందని, రవాణా ఖర్చులతో పాటు సమయం వృథా అవుతోందని మంగేశ్వరరావు కంపెనీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా చిన్న రైతులు తమ పంటను అమ్ముకోవడానికి పడుతున్న ఇబ్బందులను వివరించి, స్థానికంగానే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు.

**వచ్చే వారమే క్లస్టర్ ఏర్పాటు..**

రైతుల విన్నపాలపై కంపెనీ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. కంపెనీకి పొగాకు అవసరం అధికంగా ఉందని, రైతులు పండించిన పొగాకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులకు ఇబ్బంది లేకుండా వచ్చే శని, ఆదివారాల్లో గౌరీదేవిపేటలోనే ప్రత్యేక క్లస్టర్ (కొనుగోలు కేంద్రం) ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అంతేకాకుండా, వచ్చే ఏడాది సాగు విస్తీర్ణాన్ని కూడా పెంచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తమ సమస్యపై తక్షణమే స్పందించి కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు హామీ ఇచ్చినందుకు రైతు ప్రతినిధులు కంపెనీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నెలాఖరులోగా లబ్ధిదారులకు అందించాలి



**పెద్దపల్లి :** జిల్లాలోని రామగుండం మండలంలోని జంగాలపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నెలాఖరులోగా లబ్ధిదారులకు అందజేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శనివారం రామగుండం మండలంలోని జంగాలపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అదనపు కలెక్టర్ అరుణశ్రీ తో కలిసి పరిశీలించి, అక్కడి మౌలిక వసతులపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఇళ్ల వద్ద నీరు, విద్యుత్, రహదారులు తదితర ప్రాథమిక సదుపాయాలను త్వరితగతిన పూర్తి చేయాని, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించాలని స్పష్టం చేశారు. అనంతరం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జంగాలపల్లి, పాములపేటలో ప్లాట్లు పొందిన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇళ్లను కూడా మంజూరు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రామగుండం మండలంలోని న్యూ మారేడుపాకలో ఆర్ అండ్ ఆర్ కాలనీ పరిశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గంగయ్య, రామగుండం తహసీల్దార్ రవీందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# అంతరించే అంచున పెంగ్విన్ జాతి పక్షులు... !

చూపులకు అందంగా, నలుపు తెలుపుల సమ్మిళిత వర్ణాలతో బొద్దుగా, ముద్దుగా కనిపించే ఎగురలేని అమాయక పెంగ్విన్ జల పక్షుల సంఖ్య రోజు రోజుకు తరుగుతూ అంతరించే అంచున ఉన్నట్లు తాజా అధ్యయనాలు వెల్లడించడం ఒక జీవవైవిధ్య విఘాత హెచ్చరికగా భావించాలి. అన్ని రకాల జీవజాతుల మనుగడతోనే మానవాళి పర్యావరణ హిత ఉజ్వల భవిత ఆధారపడి ఉందని మనకు తెలుసు. పెంగ్విన్ అనబడే నీటిలో నివసించే పక్షులు అధికంగా దక్షిణ అర్ధగోళం(సదరన్ హెమిస్పియర్)లో సహజంగా కన్పిస్తాయి. పెంగ్విన్‌లలో దాదాపు 20 రకాల జాతులు ఉన్నాయి. వీటిలో అతి పెద్ద రకాలను 'ఎంపెరర్ పెంగ్విన్'లుగా, అతి చిన్న జాతి పెంగ్విన్లు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ తీరప్రాంతాల్లో కనిపిస్తాయి. వీటి సహజ నలుపు తెలుపు వర్ణాలు సముద్ర జలాల్లో వీటిని వేటాడే జీవుల నుంచి కనిపించకుండా (క్యామోఫ్లాజ్) ఉండడానికి దోహదపడతాయి. పెంగ్విన్ పక్షుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందా ! పక్షుల వర్గంలో ఉన్న పెంగ్విన్‌లు ఎగురలేనప్పటికీ అద్భుతంగా ఏకధాటిగా 60 మైళ్ల వరకు తమ రెక్కల సహాయంతో ఈదడం, 530 మీటర్ల తోతు వరకు డైవింగ్ చేయగలవు. వేగంగా ఈదగల 'జెండా పెంగ్విన్'లు గంటకు 35 కిమీ దూరం ప్రయాణం చేయగలవు. పెంగ్విన్ పక్షి జాతులను కాపాడుకోవడానికి సామాన్య జనాల్లో అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 25 ఏప్రిల్ రోజున "ప్రపంచ పెంగ్విన్ దినోత్సవం" పాటించుట ఆనవాయితీగా వస్తున్నది. మానవ కదలికలు లేని ప్రదేశాల్లో స్వేచ్ఛగా జీవించే పెంగ్విన్ పక్షుల మనుగడ కాలక్రమంలో ప్రశ్నార్థకంగా మారుతున్నది. పర్యావరణ కాలుష్యం, భూతాపం, ప్రతికూల వాతావరణ మార్పులు, అతిగా చేపలు పట్టడం, అవి నివసించే ప్రాంతాల్లో మానవ కదలికలు పెరగడం, మానవ అనవసర కదలికలతో పెంగ్విన్ పక్షుల ఉనికి ప్రమాదంలో పడుతున్నది. పర్యావరణ కాలుష్యాన్ని గుర్తించడానికి పెంగ్విన్ పక్షుల విచిత్ర ప్రవర్తనలు గమనించడం జరుగుతుంది. పెంగ్విన్ అవగాహన దినం కార్యక్రమాలు: ప్రపంచ పెంగ్విన్ దినోత్సవం-2026 వేదికగా పెంగ్విన్ పక్షుల గూర్చి వివరాలను తెలుసుకోవడం, వాటి పరిరక్షణకు పటిష్ట కార్యాచరణ

# మలేరియా రహిత సమాజమే లక్ష్యం

## వైద్యాధికారి న్యూటన్ గజ్జెహల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం



**హోళగుంద, ఏప్రిల్ 25,ప్రజా జ్యోతి న్యూస్ –** ప్రపంచ మలేరియా దినోత్సవం – 2026 ని పురస్కరించుకుని గజ్జెహల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్యాధికారి న్యూటన్ ఆధ్వర్యంలో శనివారం భారీ అవగాహన కార్య క్రమం నిర్వహించారు. గజ్జెహల్లి పీహెచ్‌సీ ఇన్‌ఛార్జ్ వైద్యాధి కారి న్యూటన్ మాట్లాడుతూ.. మలేరియాను అంతం చేద్దాం: ఇప్పుడు మనం చేయగలం.. ఇప్పుడు మనం చేయాలి" అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం కల్పించామ న్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో ఆరోగ్య కార్యకర్తలు, వాలంటీర్లు గ్రామంలో అవగాహన ర్యాలీ చేపట్టడం జరిగిందని తెలిపారు. దోమతెరల వినియోగం, నిల్వ ఉన్న నీటిని తొలగించడం ద్వారా దోమల పెరుగుదలను ఎలా అరికట్ట వచ్చో బ్యానర్ల ద్వారా ప్రజలకు వివరించామన్నారు. గ్రామంలో ఫీవర్ నిఘా పెంచి, అనుమానితులకు అక్కడికక్కడే రాపిడ్ డయాగ్నస్టిక్ టెస్ట్‌లు నిర్వహించామ న్నారు. దోమల వికర్షకాలను వాడటం మరియు వారంలో ఒకరోజు "డ్రై డే" పాటించడంపై నర్సింగ్ సిబ్బంది ప్రత్యక్ష ప్రదర్శన ఇవ్వడం జరిగిందని తెలిపారు. మలేరియా నిర్మూలనలో విశేష కృషి చేస్తున్న ఆశా వర్కర్లను ఈ సందర్భంగా సన్మానించారు. మలేరియాను మూలాల నుండి నిర్మూలించడమే తమ లక్ష్యమని, ప్రతి ఇల్లూ ఈ పోరాటంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. తీవ్రమైన జ్వరం, చలి, తలనొప్పి వంటి లక్షణాలు ఉంటే వెంటనే ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాల కు పాల్పడితే కఠిన చర్యలు



**ప్రజా జ్యోతి, చెన్నూరు, ఏప్రిల్ 25** చట్ట వ్యతిరేక కార్యక్రమాల కు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని చెన్నూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. కె. చాంద్ బాషా అన్నారు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం మాట్లాడుతూ, గంజాయి, మట్కా జూదం, గ్యాంబ్లింగ్ కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఇసుక అక్రమరవాణా చేసిన కఠిన చర్యలు ఉంటాయని, మహిళల భద్రత అధిక ప్రాధాన్యత ఉంటుందని, వేసవికాలం కావున పిల్లలు పెన్నా నది ఒడ్డుకు, గండి వంటి ప్రాంతాలకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త తీసుకోవాలని అన్నారు. కడప కర్నూల్ జాతీయ రహదారిలోని కొత్త రోడ్డు మీద రోడ్డుగా అడ్డంగా ఉన్న షాపులను, హోటల్లో, ఆటోలను ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండే విధంగా ఉంచుకోవాలని అన్నారు. రాత్రి 10:30 తర్వాత షాపులన్నీ మూయవలెను. మద్యం బహిరంగ ప్రదేశాల్లో సేవించకూడదని అలా సేవించినచ ఆయన హెచ్చరించారు. రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ కి ఇచ్చామని అన్నారు. సాయం త్రం సమయంలో వాహనాలు తనిఖీ చేయడం హెల్మెట్, లైసెన్సు, వాహనముకు సంబంధించిన పత్రాలు అన్నీ ఉండవలెనని అన్నారు.

## అధికార పార్టీకి రెవెన్యూ అధికారులు కొమ్ముకాస్తున్నారని దళిత మహిళల ఆందోళన

**చిగురుమామిడి :** రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం తోపాటు అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న అధికారులు న్యాయం చేయడం లేదని వారి తీరుపై మహిళ రైతులు రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. మహిళా రైతులు మాట్లాడుతూ చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన బోయిని లక్ష్మీ అనే మహిళ తన వ్యవసాయ భూమి సర్వే నెంబర్ 735, 736/ఈ వ్యవసాయ భూమి పక్కన మరో రైతు కూతురు రవీందర్ రెడ్డి అనుమతి లేకుండా వారం రోజుల క్రితం వ్యవసాయ బావి మొదలుపెట్టి ఈనెల 19న సైడ్ బోర్లు వేశారని పేర్కొన్నారు. దీంతో బాధిత మహిళ లక్ష్మీ రెవెన్యూ కార్యాలయం అధికారులకు ఫిర్యాదు చేయగా తహసీల్దార్ ఆదేశాల మేరకు ఆర్ఐ, జీపీవో వెళ్లి పరిశీలించి లారీని సీజ్ చేసి నామమాత్రపు జరిమానా విధించారని ఆరోపించారు. అయినప్పటికీ బావిలో ఉన్న సైడ్ బోర్లను తొలగించలేదని, దీంతో 3.22 ఎకరాల వరి పంట పూర్తిగా ఎండిపోయిందని బాధితులు వాపోయారు. అక్రమంగా బావిని తవ్విన లారీని సీజ్ చేయాలని, సైడ్ బోర్లను తొలగించాలని, ఎండిన వరి పంటకు నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు.

# మలేరియా రహిత సమాజమే లక్ష్యం

: డా.శ్రీదేవి

**గౌరిదేవిపేటలో ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం**

**ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించిన వైద్య సిబ్బంది**

**ఎటపాక, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** దోమల నివారణతోనే ప్రాణాంతక వ్యాధులను అరికట్టవచ్చని గౌరిదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీదేవి పేర్కొన్నారు. శనివారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎటపాక మండలం గౌరిదేవిపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు..మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు దోమల ద్వారానే వ్యాప్తి చెందుతాయని, వీటి పట్ల ప్రజలు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ శ్రీదేవి సూచించారు. ఇళ్ల పరిసరాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పాత టైర్లు, కొబ్బరి



చిప్పలు, పగిలిన కుండల్లో నీరు చేరకుండా జాగ్రత్త పడాలని చెప్పారు. నీటి నిల్వ పాత్రలను తరచూ శుభ్రం చేసుకోవాలని సూచించారు.దోమకాటుకు గురికాకుండా రాత్రి వేళల్లో దోమతెరలు వినియోగించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం "మలేరియాను తరిమికొడదాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం" అంటూ నినాదా



లు చేస్తూ వైద్య సిబ్బంది గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. జ్వరం వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా సమీప ఆరోగ్య కేంద్రానికి వచ్చి రక్త పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ పున్నమ్మ, హెచ్‌వి లక్ష్మి, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా వర్కర్లు మరియు పీహెచ్‌సీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మలేరియా రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి వైద్యాధికారుల పిలుపు

**(పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి)**ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా వింజరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. "మలేరియా నివారణ మన చేతుల్లోనే" అనే ప్రధాన సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.



**అవగాహన ర్యాలీ -- వైద్యాధికారుల ప్రసంగం**

ఈ సందర్భంగా వైద్యాధికారులు డాక్టర్ మురళీధర్ మరియు డాక్టర్ వాసు మాట్లాడుతూ, దోమల ద్వారా వ్యాపించే మలేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో మలేరియా నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి నినాదాలు చేశారు.

ప్రజలు పాటించాల్సిన కీలక వ్యాధి వ్యాప్తిని అరికట్టడానికి వైద్యులు ఈ క్రింది జాగ్రత్తలు వివరించారు.

**దోమల తెరలు:**

నిద్రించే సమయంలో చిన్న, పెద్దలు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా దోమల తెరలను ఉపయోగించాలి.

**పరిసరాల శుభ్రత:**

ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ముఖ్యంగా పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పూల కుండీలలో నీరు చేరితే దోమలు అభివృద్ధి చెందుతాయని, వాటిని ఎప్పటికప్పుడు తొలగించాలని కోరారు.

**లక్షణాల గుర్తింపు:**

తీవ్రమైన జ్వరం, వణుకు, అధికంగా చెమటలు పట్టడం వంటి లక్షణాలు ఉంటే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే చికిత్స పొందాలి.

**ఉచిత సేవలు -- ప్రభుత్వ సదుపాయాలు**

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మలేరియా నిర్ధారణ పరీక్షలు, చికిత్స మరియు మందులు పూర్తి ఉచితంగా అందజేస్తున్నట్లు వారు వెల్లడించారు. అలాగే, ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికీ వెళ్లి వ్యాధి నివారణపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు హెల్త్ అసిస్టెంట్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హుషారుగా మొదలైన కబడ్డీ పోటీలు





**తేది 26/04/2026.**

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-** యం. నరేష్. పాతపట్నం శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కబడ్డీ పోటీలు అత్యంత ఉత్సాహభరితంగా సాగాయి. ఈ క్రీడలను ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. భక్తి భావంతో పాటు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలను ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన జట్లు ఈ టోర్నీలో పాల్గొని తమ ప్రతిభను చాటాయి. హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లను చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. విజేతలకు ఆలయ కమిటీ తరపున నగదు బహుమతులు మరియు జ్ఞాపికలను అందజేస్తారు. వార్షికోత్సవ వేళ ఇటు ఆధ్యాత్మికం, అటు క్రీడా సంబరాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# శ్రీ సత్య సాయి బాబా మజ్జిగ చలివేంద్రం




**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-**యం. నరేష్. పాతపట్నం భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య ఆశీస్సులతో కన్వీనర్ మరియు సాయి కుటుంబ సభ్యులు పాతపట్నం వారి సహకారంతో తేదీ 18/04 /2026 నుండి మజ్జిగ చలివేంద్రము ప్రారంభించబడి, నడుపుబడుచున్నది. ఈ దినం తే25/04/2026దీన సాయి సభ్యులు స్వర్గీయ పారశెల్లి సరస్వతి 46వ వర్ధంతి సందర్భంగా కుమారుడు రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు , జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు సహకారంతో నిర్వహించబడుతుంది.

# శ్రీ శ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో ఘనంగా పవమాన హోమం

**గుంతకల్లు ఏప్రిల్ (ప్రజా జ్యోతి)** కసాపురం గ్రామంలోని శ్రీ శ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతలమ్మ,ఆలయ ధర్మకర్త తలారి తేజ శనివారం 9:30లకు పవమాన హోమం చేయించుకున్న ఉభయ దారులు సుంకు శారదమ్మ/క్రీ!శే! పంపాపతి కుమారుడు ఇందిష్ దేవస్థానం అర్చకులు. శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి నవ కలశ స్థాపన విశేషంగా స్వామివారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు విశేషంగా అలంకరణ అనంతరం నాగ వల్లి దళార్చన తులసీదళార్చ న సింధూరార్చన పూజ కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున ఈ పవమాన హోమంలోభక్తాదులు పాల్గొనడం జరిగింది. ఆలయ ధర్మకర్త తలారి తేజ మాట్లాడు తూ ఈరోజు పవమాన హోమం నిర్వహించుకున్న ఉబయదాలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు సప్త చిరంజీవులు దేవస్థానం ఇద్దరు ఉన్నారని వారు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారు మరియు పరశురామ స్వామి అని తెలపడానికి సంతోషిస్తున్నామన్నరు. రాజగోపురానికి 35000/ విరాళం అందించిన భానుమతి కి తలారి శకుంతలమ్మ ,తేజ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాద వితరణ చేశారు. శ్రీ లక్ష్మీనారాయణ స్వామి నిత్య అన్నదానం అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నదానం మించిన దానం మరొకటి లేదు భక్తాదులుఅన్నదానికి తమ వంతు విరాళాలు అందించి



స్వామి అమ్మవారి అనుగ్రహా నికి పాత్రులు కాగలరని మన వి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల వ్యవస్థాపకులు ధర్మకర్త అర్చకులు దేవస్థాన సిబ్బంది అన్నదాన సేవకులు భక్తాదు లు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ రిషిప్షన్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి



**రామాపురం ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** రామాపురం మండలం, పాత రామాపురశీ కు చెందిన యార్రగుండల్లా వెంకటరమయ్య కుమారుడు శ్రీనివాసులు వివాహ రిషిప్షన్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి పాల్గొని నూతన వధు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ కర్ణపు విశ్వనాథ్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మాసన వెంకటరమణ, మాజీ సర్పంచ్ నాగభూషణ్ రెడ్డి, వెంకటరెడ్డి, పెద్దిరెడ్డి,మల్రెడ్డి శ్రీధర్ రెడ్డి,సత్య యాదవ్, మాజీ డైరెక్టర్ ఆంజనేయులు, ఆదినారాయణ రెడ్డి, రమణ, రామచంద్రరెడ్డి,రెడ్డి శేఖర్ తదితరులు ఉన్నారు.

## నిలిచిన ఇంధన సరఫరా బంకుల వద్ద బారులు తీరిన వాహనాలు




**లక్కిరెడ్డిపల్లి ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని లక్కిరెడ్డిపల్లిలో పెట్రోల్ డీజిల్ కొరత ప్రజలను వినియోగదారులను వేధిస్తోంది. లక్కిరెడ్డిపల్లి లోని అనేక బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. జిల్లా కేంద్రం నుండి డీజిల్ పెట్రోల్ సరఫరా కాకపోవడం బంకు యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెట్రోలు, డీజిల్ బుక్ చేసిన తర్వాత నాలుగు నుండి ఐదు రోజులకు వచ్చే పరిస్థితి ఏర్పడుతుందని యజమానులు తెలుపుతున్నారు.పెట్రోల్ బంకుల ఎదుట వాహనదారులు క్యూ కట్టారు. పెట్రోల్ డీజిల్ కొరత వస్తుందన్న అనుమానంతో వాహనదారులు ఎగబడి క్యాన్లలో సైతం వినియోగదారులు పెట్రోలు నింపుకొని వెళ్తున్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి డీజిల్ పెట్రోల్ కొరతలేకుండా చూడాలని పెట్రోల్ బంక్ యజమానులు వినియోదారులు ప్రజలు వ్యాపారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సబ్ జైల్ ను సందర్శించిన చైర్ పర్సన్

**యం. రోషిని. తేది 26/04/2026**





**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-** యం. నరేష్. పాత పట్నం ఈరోజు హానరబుల్ చైర్ పర్సన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ పాట్నం మిస్ యం. రోషిని సబ్ జైల్పాతపట్నం సందర్శించారు జైల్లో ఉన్న పర్సన్స్ తో మాట్లాడి వారిలో ఎవరికైనా అడ్వకేట్ లేకపోతే గవర్నమెంట్ అడ్వకేట్ ను ప్రొవైడ్ చేస్తామని తెలియజేశారు. వారి ఫుడ్ పరిశీలించారు బేరక్ లను పరిశీలించారు అలాగే రికార్డులను వాష్ రూమ్ స్టోర్ రూమ్ ని పరిశీలించారు ఇందులో జైలు సూపరింటెండ్ కూడా పాల్గొన్నారు. మే 9వ్త న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారు అందరూ రాజీ పడదగ్గ క్రిమినల్, సివిల్, చెక్ బౌన్స్ మరియు భార్య భర్తల గొడవలు పరిష్కారం చేసుకోవాలని తెలియజేశారు.

## సబ్ జైల్ ను పరామర్శించిన జూనియర్ సివిల్ జడ్జి



**గోపవరం ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మండల న్యాయ సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో పీన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి. వై .సరిత బద్వేల్ సబ్ జైలును తనిఖీ చేయడం జరిగింది . సబ్ జైలు రిజిస్టర్ పరిశీలించి అనంతరం అక్కడున్న ఖైదీలను పరమర్శించి వారి కి కావాల్సిన అవసరాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు మరియు పరిసరాలను వసతి గృహాలను ఆహార వివరములను తెలుసుకొని న్యాయ విజ్ఞాన పరమైన సలహాలను ఇచ్చి మానసిక పరివర్తనను కలిగి ఉండాలని వారికి వివరించారు.

# మహిళలు, చిన్నారుల భద్రతపై సమగ్ర అవగాహన కార్యక్రమం

**మహిళా సంరక్షణ చట్టాలపై మహిళల్లో స్పష్టమైన అవగాహనచైతన్యం కార్యక్రమం!..**

**స్త్రీరక్ష పోర్టల్,శక్తి టీమ్ అత్యవసర సేవల వినియోగంపై మార్గనిర్దేశం.**

**క్రైం అగనెస్ట్ ఉమెన్ నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలపై సూచనలు!.. జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ (ఐ. పి.ఎస్) ఆదేశాల మేరకు!..**

**చింతూరు ఏ.ఎస్.పి,బి హేమంత్ ఆధ్వర్యంలో!..వి.ఆర్.పురం,ఎస్సై,సాధిక్!.. తదితర పోలీస్ అధికారులు!..**






**వి.ఆర్.పురం,ఏప్రిల్25(ప్రజాజ్యోతి ప్రతినిధి)**మహిళల చిన్నారుల భద్రత విషయంలో,మహిళా సంరక్షణ,చట్టాలపై మహిళల్లో స్పష్టమైన కార్యక్రమం నిర్వహించామని ఏ.ఎస్.పి హేమంత్, స్పష్టంచేశారు. శనివారం, వరరామచంద్రాపురం, జడ్పీ. హైస్కూల్లో మహిళల భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏ.ఎస్.పి,బి హేమంత్, మాట్లాడుతూ,కార్యక్రమంలో భారీగామహిళలు పాల్గొని పోలీస్ శాఖ అందించిన సూచనలను ఆశక్తిగా స్వీకరించారని ఆయన తెలిపారు. మహిళలపై జరుగుతున్న వివిధరకాలనేరాలు, ముఖ్యంగా గృహహింస,వేధింపులు, సైబర్ మోసాలు, బాల్య వివాహాలవంటి అంశాల పై వివరంగా అవగాహన కల్పించారు.అలాగే. క్షేత్రస్థాయిలో మహిళల సమస్యల పరిష్కారం కోసంరూపొందించి అమలుచేస్తున్న, శక్తియాప్ టీమ్ సేవలు మరియు మహిళల కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్లు,పోలీస్ స్టేషన్‌లో అందించే సేవలగురించి వివరంగా సూచనలు చేశారు. మహిళలు ఎలాంటి సమస్యలుఎదుర్కొన్నా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని, చట్టంవారికి పూర్తిరక్షణ కల్పిస్తుందని భరోసానిచ్చారు. కుటుంబ మరియు సామాజిక స్థాయిలో మహిళల భద్రతకు అందరూ బాధ్యతవహించాలని సూచించారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్య క్రమాల ద్వారామహిళల్లో ధైర్యం, స్వీయరక్షణ భావన పెంపొందించడం పోలీస్ శాఖ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. మహిళలుతమ హక్కులపై అవగాహన పెంపొందించుకుని, సురక్షితమైన సమాజనిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు వెంటనే డయల్ 100/112 కి సమాచారం అందించాలని,తక్షణ సహాయం చేయడానికి పోలీస్ శాఖ ముందుంటుందని విజ్ఞప్తి చేశారు.ఈ అవగాహన కార్యక్రమంలోరేఖపల్లి, పి.హెచ్.సి,వైద్యురాలు డాక్టర్ నీలుఫర్,వరరామచంద్రాపురం,పోలీస్ సిబ్బంది,పోలీసు అధికారులు,కూటమి నాయకులు తదితరులు హాజరయ్యారు.

## టీడీపీలోకి భారీగా వలసలు


**కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో 35 కుటుంబాల చేరిక**

**కండువా కప్పి ఆహ్వానించిన మండల నేతలు**



**కూనవరం, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు వెల్లువెత్తుతున్నాయి. శనివారం కూనవరం మండలంలోని కరకగూడెం గ్రామానికి చెందిన మాజీ వైఎస్సార్సీపీ సర్పంచ్ కరక వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సుమారు 35 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. మండల కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు వారికి పసుపు కండువాలు కప్పి ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాహిత విధానాలు, మండల స్థాయిలో పార్టీ నాయకత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు తమను ఎంతగానో ప్రభావితం చేశాయని తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి, గ్రామ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోడియం అప్పారావు మండల ప్రధాన కార్యదర్శి, గడేసుల ప్రేమ్ చందు మాజీ మండల అధ్యక్షుడు,కరక సర్వేశ్వరావు మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు, కరక సాంబ గ్రామ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీలో భారీగా చేరికలు జరగడంతో కరకగూడెం గ్రామంలో పసుపు పండుగ వాతావరణం నెలకొంది.

## పామిడి వాసులు. అనంతలో జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మిత్రబృందం



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** అనంతపురం జిల్లాలో బర్త్డే వేడుకలో.కలిసిన మిత్రులు.34. సంవత్సరం బర్త్డే జరుపుకున్న. సుధాకర్. వాళ్ళ స్నేహితులు. ఒకచోట కలిసి తన చిన్ననాటి మిత్రుడు.కు జన్మదిన.వేడుకలు ఘనంగా. అనంతపురంలో తన చిన్ననాటి మిత్రులంతా కలిసి ఘనంగా జరిపించారు. ఈ వేడుకల్లో. నగేష్ యాదవ్. సునీల్. వినోద్ కుమార్ వీళ్ళందరూ ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగినది.

# దాతృత్వం చాటుకున్న ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు

**– ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత**



**విజయవాడ ప్రజాజ్యోతి న్యూస్:** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వర రావు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. పాలిశెట్టి సత్యారావు సోదరుడు పాలిశెట్టి ఉమా ( బస్టాండ్ ఆటో డ్రైవర్ ) ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలిసిన ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు ఈ విషయాన్ని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి ఆయన సానూలంగా స్పందించి రూ.10,000 తన సొంత నిధుల నుండి ఎమ్మెల్యే బోండా ఉమా తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి ఈ విషయాన్ని తీసుకోవాలి ప్రభుత్వం తరుపున కూడా అన్ని విధాలా సహాయం అందేలా చర్యే తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# క్లస్టర్ లోకో కస్టర్ శిక్షణలో పాల్గొన్న కూనవరం క్లస్టర్ ఇన్‌చార్జ్ షేక్ రసూల్




**కూనవరం, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** క్లస్టర్ లోకో కస్టర్ శిక్షణ తరగతుల్లో కూనవరం మండలం కో--క్లస్టర్ ఇన్‌చార్జ్ షేక్ రసూల్ పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రెండు రోజులపాటు నిర్వహించగా, పార్టీ బాధ్యతలు, కార్యాచరణ విధానం, గ్రౌండ్ స్థాయి వ్యవస్థ బలోపేతం వంటి పలు అంశాలపై విస్తృతంగా మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో నారా చంద్రబాబు నాయుడు "కాఫీ కబుర్లు" పేరుతో సుమారు రెండు గంటలపాటు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కార్యకర్తల ఆరోగ్య సమస్యలు, పార్టీ ప్రస్తుత స్థితిగతులు, నియోజకవర్గ స్థాయి సమస్యలపై సమగ్రంగా చర్చించారు. కూనవరం మండలంలోని ప్రజా సమస్యలను వివరించిన క్లస్టర్ ఇన్‌చార్జ్ షేక్ రసూల్, అదనంగా రెండు సేవలను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని ముఖ్యమంత్రివారి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమం పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని నాయకులు పేర్కొన్నారు.

# పాలిసెట్ నిర్వహణలో కలెక్టర్ ప్రత్యేక దృష్టి



**బాపట్ల ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లాలో పాలిసెట్--2026 ప్రవేశ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఐఏఎస్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణ మండలి ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ పరీక్షలను శనివారం జిల్లా కేంద్రంలోని పలు కేంద్రాల్లో సమర్థంగా నిర్వహించామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ బాపట్ల పాలిటెక్నిక్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని స్వయంగా పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలపై సమీక్షించారు. పరీక్ష కేంద్రాల్లో త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు తదితర సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లా కేంద్రంలోని మూడు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 953 మంది విద్యార్థులకు గాను 833 మంది హాజరయ్యారని, 120 మంది గైర్హాజరయ్యారని వెల్లడించారు. బాపట్ల పాలిటెక్నిక్ కళాశాలలో 319 మందికి గాను 279 మంది హాజరై 40 మంది గైర్హాజరయ్యారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో 335 మందికి గాను 292 మంది హాజరై 43 మంది గైర్హాజరయ్యారు. బాపట్ల ఫార్మసీ కళాశాలలో 299 మందికి గాను 262 మంది హాజరై 37 మంది గైర్హాజరైనట్లు వివరించారు.పరీక్షల నిర్వహణలో ఎటువంటి అవాంతరాలు లేకుండా సజావుగా కొనసాగినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షల పర్యవేక్షణలో అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేయడం వల్లనే ఈ విజయవంతమైన నిర్వహణ సాధ్యమైందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ పి. గ్లోరియ, డీఈఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథ్ రెడ్డి, తహశీల్దార్ షేక్ సలీమా, సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఫైల్ నెంబర్ 1 ఫోటో రైట్ అప్. మాట్లాడుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**1000 కోట్లు వేతన బకాయిలు చెల్లింపులు చేయండి. ఉపాధి హామీ పథకం కూలీల సమస్యలపై ఈనెల 27న ధర్నా. జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు ఆలపాక శ్రీనివాసులు.**



**ముత్తుకూరు, ఏప్రిల్ 25( ప్రజా జ్యోతి)** జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో గత సంవత్సరం డిసెంబర్ నెల నుంచి ఇప్పటివరకు కూలీలకు చెల్లించవలసిన 1000 కోట్ల వేతనాలు బకాయిలు వెంటనే చెల్లించాలని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు ఆలపాక శ్రీనివాసులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం ఆయన పంటపాలెం గ్రామంలో తన నివాసం నందు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం నాయకత్వంలో జరిగే కార్యక్రమంలో జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తూ వినతి పత్రాన్ని అందజేస్తామన్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సహకారంతో రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్ర రెడ్డి నాయకత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు ఆలపాక తెలియజేశారు. ఉపాధి హామీ పథకం కూలీలతో కలిసి ఈ ధర్నా చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఎంపీటీసీ సభ్యులు, జడ్పిటిసి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు, నాయకులు విచ్చేస్తున్నట్లు పేర్కొన్నారు. శాంతియుతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అధ్యక్షుడు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ సుగుణ, ఎంపీటీసీ సభ్యులు విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి నెల్లూరు శివప్రసాద్, ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు చెంగారెడ్డి , మాజీ ఉపసర్పంచ్ బ్రహ్మానందం, పార్టీ నాయకులు దిలీప్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నంద్యాల జిల్లా లో పెట్రోల్--డీజిల్ కొరతపై జేపీసీ ఆందోళన... అధికారులకు గట్టి హెచ్చరిక!




**నంద్యాల ఎప్రిల్ = 25ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ తీవ్ర కొరత నెలకొని ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య వెంటనే పరిష్కరించాలని కోరుతూ నంద్యాల జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీరువాల భాష మాట్లాడుతూ--- ఎండాకాలంలో సాగు పనులు ఊపందుకున్న వేళ ఇంధన కొరత రావడం రైతులకు గుండెకోతగా మారిందని అన్నారు.

ట్రాక్టర్లు, మోటార్లు, వ్యవసాయ యంత్రాలు నిలిచిపోవడంతో పంటలపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే సాధారణ ప్రజలు కూడా రోజువారీ పనుల కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పెట్రోల్ బంకులకు తగినంత ఇంధన సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ప్రజల కష్టాలు తీర్చాలి -- ఇంధన సరఫరా వెంటనే పునరుద్ధరించాలి.

## ఫైల్ నెంబర్ 2 ఫోటో రైట్ అప్. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు.

**షేక్ అలిముత్తు దాతృత్వంతో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు.**

**ప్రారంభించిన ఎంపీడీవో నాగమణి.**



**ముత్తుకూరు, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** సర్వేపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు, బ్రహ్మదేవి అధికార పార్టీ నాయకులు షేక్ అలిముత్తు దాతృత్వంతో శనివారం బ్రహ్మదేవి సెంటర్ వద్ద త్రాగునీరు, మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు కావడం జరిగింది. వేసవికాలంలో రెండు నెలల పాటు ప్రజల దాహార్తిని తీర్చే విధంగా సామాజిక సేవా కార్యక్రమాలకు దాతలు సహకారం అందించాలని ప్రభుత్వం పిలుపునిచ్చిన నేపథ్యంలో తాను ఉన్నానంటూ మైనార్టీ నాయకులు షేక్ సహకారం అందించారు. ఆయన ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ఎంపీడీవో నాగమణి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున గ్రామస్తులు హాజరయ్యారు. స్థానిక అధికార పార్టీ నాయకులు, పంచాయతీ అభివృద్ధి అధికారి లెనిన్, సచివాలయం సిబ్బంది విచ్చేశారు. చలివేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఎంపీడీవో మాట్లాడారు. రెండు నెలలపాటు చలివేంద్రం నిర్వహణ బాధ్యతకు ముందుకు వచ్చిన మైనార్టీ నాయకులకు అభినందనలు తెలియజేస్తున్నామని ఎంపీడీవో పేర్కొన్నారు. సామాజిక సేవ కార్యక్రమాలకు దాతలు సహకారం అందిస్తే ప్రభుత్వాలు ప్రశంసా పత్రం అందజేస్తాయని ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గౌరవప్రదంగా సీ.ఎం చంద్రబాబు నాయుడుని కలిసిన క్లస్టర్ ఇంచార్జ్ జన్నిభాస్కర్.




**అనంతగిరి మండలం. ఏప్రిల్ 25. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అరకు నియోజకవర్గం. అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ జన్ని భాస్కర్ శనివారం నాడు మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును గౌరవప్రదంగా కలిసి అనంతగిరి మండల సమస్యలను వివరించినట్లు భాస్కర్ ప్రజా జ్యోతి దినపత్రికకు తెలిపారు. క్లస్టర్ ఇన్చార్జిల శిక్షణ తరగతులలో భాగంగా ఈ అవకాశం దక్కిందని ఆయన అన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాత అందరివాడు సువర్ణరాజు

పోదూరులో ఘనంగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ.. ఘన నివాళులు
అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అన్ని కులాలకు అభివృద్ధికి లబ్ది
సామాజిక, ఆర్థిక న్యాయపరమైన ఎదుగుదలకు ఆయన చట్టాలు ఉపకరిస్తున్నాయ్
అంబేద్కర్ మహనీయుని గురించి ఎంత చెప్పిన తక్కువే
రాజ్యాంగంలో ఆయన పొందిపర్చిన రిజర్వేషన్లే పదవి బాధ్యతలు చేపట్టడానికి కారణం.. పోదూరు మాజీ సర్పంచ్



**పోదూరు, (ఆంధ్రప్రభ), – ఏప్రిల్ –25 :** భారత రాజ్యాంగ నిర్మాత, దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాత, అందరివాడని పోదూరు మాజీ సర్పంచి, పోదూరు మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు చెట్టిబత్తుల సువర్ణరాజు అన్నారు. పోదూరు పెద్దపేట, సంతబజార్ వద్ద స్థానిక సర్పంచి చెట్టిబత్తుల సువర్ణరాజు ఆర్థిక సాయంతో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహ ప్రతిష్ట అత్యంత వైభవంగా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా వైసిపి, టిడిపి, జనసేన, బిజెపి, కాంగ్రెస్, సిపిఎం, బహుజన సమాజ్ వాది పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు గ్రామ పెద్దలు, ఆయా పలు సంఘాల నాయకులు పెద్దలు అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి విచ్చేసి ఆ మహనీయునికి పూలమాలలు వేసి నివాళులర్పించి జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచి సువర్ణరాజు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలు అట్టడుగునా దళితులకు, వెనుకబడిన తరగతులవారికి, నిరుపేదలకు సామాజిక, ఆర్థిక ఎదుగుదలకు న్యాయపరమైన సహకారానికి ఎన్నో అద్భుతమైన చట్టాలు రూపొందించారు అన్నారు. దీంతో అన్ని సామాజిక వర్గాలవారికి ఆయన రాజ్యాంగంలో పొంది పరిచిన చట్టాలు అండగా నిలుస్తూ ఉపకరిస్తున్నాయి అన్నారు. నేను వార్డు మెంబర్ గా, గ్రామ ఉప సర్పంచ్ గా, ఎంపీటీసీ సభ్యునిగా, పోదూరు మండల ఉపాధ్యక్షునిగా, సర్పంచిగా పదవీ బాధ్యతలు చేపట్టాలంటే ఆనాడు అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్ నే అని సగర్వంగా చెపుతున్నానన్నారు. ప్రతి ఒక్కరికి విద్య, ఉద్యోగం, రాజకీయమైన పదవుల్లో స్థానం లభించింది అంటే రిజర్వేషన్ ని హక్కుగా ఆయన రాజ్యాంగంలో పొందుపరచడమే అని స్పష్టం చేశారు. అంబేద్కర్ మహనీయుని గురించి ఎంత చెప్పినా తొక్కే అవుతుందని దేవుడు భారతదేశానికి అవసరమైన జ్ఞానవంతుణ్ణి అందించాడు అంటే అది ఆ అంబేద్కర్ అన్నారు. దేశ స్వాతంత్ర్యానికి పాటుపడిన స్వాతంత్ర సమరయోధులు, సమాజంలో అసమానతలు తొలగించడానికి భారతావని పురిటి గడ్డపై పుట్టిన మహనీయుల్లో భిన్న మతాలు, భిన్న సాంప్రదాయాలు, విభిన్న ఆర్థిక అసమానతలు తొలగించి సులభతర సౌలభ్యం కలిగిన పాలనకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ఎంతో ఉన్నతమైనది అన్నారు. కార్యక్రమంలో పోదూరు సొసైటీ మాజీ అధ్యక్షుడు, ఆచంట ఏఎంసి మాజీ వైస్ చైర్మన్, పాలకొల్లు క్షత్రియ పరిషత్తు సంఘం అధ్యక్షుడు చేకూరి సూర్యనారాయణ రాజు (సూరిబాబు), టిడిపి మండల అధ్యక్షుడు, కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కోశాధికారి రుద్రరాజు రమేష్ రాజు, పోదూరు సొసైటీ మాజీ అధ్యక్షులు వైసిపి మండల మాజీ అధ్యక్షులు రుద్రరాజు శివాజీరాజు, పోదూరు సొసైటీ అధ్యక్షులు దొమ్మేటి పురుషోత్తం, పోదూరు గ్రామ మాజీ ఉపసర్పంచి శీలబోయిన జయరామకృష్ణ, పోదూరు పెదపేట మాజీ వార్డు సభ్యుడు గంటా భాస్కరరావు, త్రిసభ్య కమిటీ సభ్యులు తోలేటి వేణు, అంబేద్కర్ బాబు, జగ్జీవన్ రామ్ లా ఎస్సీ గ్రామ కమిటీ అధ్యక్షులు మోహన్ రావు, పోదూరు గ్రామం మాజీ సర్పంచ్ కుసుమే మోషేన్, టిడిపి నాయకులు రుద్రరాజు బంగారాజు, ఆచంట ఏఎంసి డైరెక్టర్, గౌడ శెట్టిబలిజ గ్రామ అధ్యక్షుడు బండి సత్యనారాయణ, వైసిపి నాయకులు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, టిడిపి నాయకులు షేక్ బావాజీ, బిజెపి గ్రామ అధ్యక్షుడు గుత్తుల వెంకటేశ్వర్లు బిజెపి నాయకులు నానాజీ, సిపిఎం పోదూరు మండల అధ్యక్షుడు కాకర వెంకటేశ్వర్లు, బహుజన సమాజ్ వాది పార్టీ పోదూరు మండల ఇంజేటి ధర్మేంద్ర, పోదూరు పెద్దపేట సంఘ పెద్దలు గంటా లాల్ బాబు, నందమూరి గంగరాజు, కాకర వెంకటేష్, గెద్దం భాస్కరరావు, అంబేద్కర్ బాబు జగజీవన్ రామ్ ఎస్సీ గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# నీటి కుంటలు తవ్వకం ద్వారా ఎండిన నేలకు నూతన జీవం

**పశువులకు అన్ని జీవ జాతులకు తాగునీటికి మరియు ని మేత**
**తయారీకి ఎంతో ఉపయోగంరైతన్నలకు మేలు కల్పించనున్న జలధార జల హారతి పనులు**




**గుంతకల్లు (అనంతపురం), ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** వర్షపు ప్రతి నీటి బొట్టు ఎంతో విలువైనది. నేలపై పడిన ప్రతి నీటి బొట్టుని వృథా కాకుండా భూమిలో నిల్వచేసి రైతుకు బంగారు భవిష్యత్తు అందిం చాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జలధార జలహారతి కార్యక్రమం అనంతపురం జిల్లాలో ప్రజలు మరియు పశు సంపదకు జీవం పోస్తోంది. ఒకప్పుడు ఎండిన మట్టిగడ్డలుగా కనిపించిన అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం నక్కనదొడ్డి పంచాయతీ నరసాపురం గ్రామంలో బీడు భూములు ఇప్పుడు మళ్లీ నీటితో కళకళలాడడం జరుగుతోంది. ఇందుకు జలధార – జలహారతి కింద చేపట్టిన నీటి కుంట (డగ్ అవుట్ పాండు) తవ్వకం ఎంతగానో ఉపకరిస్తోంది. భవిష్యత్తులో నీటి కొరత తీర్చేందుకు నీటి కుంట (డగ్ అవుట్ పాండు) తవ్వకం సహకరిస్తుంది. నీటి కుంటల తవ్వకంతో గ్రామంలో రైతులు, ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గుంతకల్లు మండలంలోని నక్కన దొడ్డి గ్రామ పంచాయ తీ పరిధిలో నీటి కుంటలు (డగ్ అవుట్ పాండు) పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ నీటి కుంట 20 ఐ20ఐ2 వీ పొడువు, వెడల్పు లోతు కొలతలు తీయడానికి సుమా రు రూ.1.5 లక్షలు ఉపాధి కార్మికుల కోసం ఖర్చు చేయ టం జరుగుతోంది. నీటి కుంటలలో వచ్చే వర్షపు నీటిని నిల్వ చేయడం వల్ల భూగర్భ జలాలు పెంపొందిం చేందుకు దోహదపడుతుంది. నీటి కుంటల తవ్వకంతో భూగర్భ జలాలు పెరిగి రైతులు ఇక నీటి కోసం ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదు. ఒకే పంటకే పరిమితమైన భూము లు ఇక రెండో పంటకు కూడా సిద్ధమయ్యే అనువైన పరిస్థి తులు ఏర్పడతాయి. నరసా పురం గ్రామంలో పని గుర్తింపు సంఖ్య 118321తో నీటి కుంట (డగ్ అవుట్ పాండు) పని చేపడుతుండగా, రవి సత్ఫలితాలను ఇవ్వనున్నా యి. ఉపాధి హామీ పథకం ద్వారా పని చేస్తున్న కూలీలు మాట్లాడుతూ తాము చేస్తున్న ఈ పనులు వర్షపు నీటిని నిల్వ చేయడం వల్ల ఆ నీరు రైతులకు ఎంతో ఉపయోగప డుతుంది. మాకు ఉపాధి లభించడం తో పాటు, మా గ్రామం పచ్చగా మారడం ఎంతో ఆనందంగా ఉంది" అని వారు గర్వంగా చెప్పారు.

# రైతులు భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలి






ఉద్యాన శాస్త్రవేత్త యుగంధర్.

**కంబదూరు ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కళ్యాణదుర్గం లక్ష్మీదేవమ్మ కృషి విజ్ఞాన కేంద్ర సిబ్బంది ఆధ్వర్యంలో కంబదూరు మండలం మరిమాకులపల్లి గ్రామంలో శనివారం అధిక ఎరువుల వాడకం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త యుగంధర్ మాట్లాడుతూ రైతులకు భూసార పరీక్షల ప్రాముఖ్యత గురించి వివరించారు. పంట దిగుబడికి భూసార పెంపే ప్రధాన లక్ష్యమని అన్నారు. భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువులు వాడితే దిగుబడులు పెరగడమే కాకుండా ఖర్చులు కూడా తగ్గుముఖం పడతాయని ఆయన సూచించారు. ఇష్టానుసారంగా ఎరువుల వాడకం తో భూసారానికి నష్టం వాటిల్లుతుందని వివరించారు.భూసార పరీక్షలపై రైతులకు కల్గిన సందేహాలను ఎప్పటికప్పుడు అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. వర్ష భావ పరిస్థితితులను ఎదుర్కోవడానికి నీటిని సంరక్షించుకోవాలని, వర్షం నీటిని నిలువ ఉంచుకోవడానికి నీటి గుంటలను పొలాల్లో ఏర్పాటు చేసుకోవాలని, వేసవిలో దుక్కులు చేసుకొని ఎక్కడ పడిన వర్షాన్ని అక్కడే ఇంకేలా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన క్షుణ్ణంగా అవగాహన కల్పిస్తూ వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది స్థానిక రైతులు పాల్గొన్నారు.

## కాకినాడలో హెల్మెట్ ర్యాలీ,ట్రాఫిక్ నియమాలపై అవగాహన-ట్రాఫిక్ 1 సిఐ ఎన్ రమేష్



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ టౌన్‌లో ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్ 1 సిఐ ఎన్ రమేష్,యమహా కంపెనీ యాజమాన్యంతో కలిసి హెల్మెట్ ర్యాలీ నిర్వహించి వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ 1 సిఐ ఎన్ రమేష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,ట్రిపుల్ రైడింగ్,మైనర్ డ్రైవింగ్,సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు.రాష్ డ్రైవింగ్,బైక్ స్టంట్స్ ప్రమాదాలకు కారణమవుతాయని హెచ్చరించారు.మాడిఫైడ్ సైలెన్సర్లు వాడరాదని,గవర్నమెంట్ నంబర్ ప్లేట్లు మాత్రమే వినియోగించాలని తెలిపారు.రెడ్ సిగ్నల్ వద్ద స్టాప్ లైన్ వెనుక వాహనాలు ఆపాలని సూచించారు.హెల్మెట్ లేని వారికి జరిమానా బదులుగా హెల్మెట్లు కొనిపించి ధరింపజేశారు.కొత్త ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఉల్లంఘనలకు ఆటోమేటిక్ ఈ–చలాన్లు జారీ అవుతాయని తెలిపారు.

## లింగంపర్తిలో వైసీపీకి షాక్-జ్యోతుల పెదబాబు ఆధ్వర్యంలో టీడీపీలోకి రజక కుటుంబాలు సాదర స్వాగతం పలికిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి.గ్రామానికి చెందిన పలు రజక సంఘానికి చెందిన కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం స్థానికంగా చర్చనీయాంశమైంది.మండల టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు ఆధ్వర్యంలో తాజా మాజీ 10వ వార్డు సభ్యులతో పాటు పలు కుటుంబాలు పెద శంకర్లపూడి టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సమక్షంలో పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలు తమను ఆకట్టుకున్నాయని తెలిపారు.గ్రామాభివృద్ధికి టీడీపీ కట్టుబడి ఉందని నమ్మకం వ్యక్తం చేస్తూ పార్టీలో చేరినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా తులసి దేవి,తులసి సూరిబాబు,మాగపాటి రాంబాబు,మర్రిచర్ల రాఘవ,దేవవరపు వెంకటేశ్వరరావు తదితరులు పార్టీలో చేరగా నూకతాటి ఈశ్వరుడు,పెంటకోట శ్రీధర్,జిగటాపు సూరిబాబు,మైరాల కనకారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు,రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూకతాటి ఈశ్వరుడు,మండల తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట శ్రీధర్ మునుపెన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రజలు టీడీపీ వైపు మొగ్గు చూపుతున్నారని స్థానిక నాయకులు పేర్కొన్నారు.ఈ చేరికలతో లింగంపర్తిలో టీడీపీ బలం మరింత పెరిగిందని వారు తెలిపారు.

## ఎమ్మెల్యే బీవీ పై మాట్లాడే అర్హత మీకు లేదు రాజీవ్ రెడ్డి -

నందరం మండల టీడీపీ మండల నాయకులు ఆగ్రహం.



**నందవరం ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):**మండలం పరిధిలో ని నాగలదిన్నె గ్రామంలో ఆక్రమణకు గురి అయిన ప్రభుత్వ భూమిని కోర్టు ఉత్తర్వులు ద్వారా స్వాధీనం చేసుకోవడానికి వెళ్ళిన ప్రభుత్వ అధికారులను వైసిపి నాయకులు అడ్డుకోవడం చాలా దారుణమ అని మండల టిడిపి నాయకులు ముగతి ఈరన్న గౌడ్, ధర్మపురం గోపాల్, మాచాపురం కాసిం వలీ అన్నారు. ఈ సందర్భంగా పాత్రికేయ సమావేశంలో వారు మాట్లాడుతూ అక్రమ దారుడికి మద్దతుగా నిలబడి అధికారులపై దౌర్జన్యంగా వ్యవహరించడం వైసిపి ఇన్చార్జ్ రాజీవ్ రెడ్డికి తగదు అని అన్నారు. 2019 – 2024 వైసీపీ ప్రభుత్వ హాయంలో ఆక్రమించుకున్న భూమిని ఆ రోజు వైసిపి మద్దతుదారుడైనటువంటి సర్పంచు పంచాయతీ తీర్మానం చేసి ఇది చట్ట విరుద్ధం అని మండలాధికారులకు పంపించడం జరిగింది. దాని ఆధారంగా అధికారులు కోర్టు ను ఆశ్రయించి ఆక్రమణకు వ్యతిరేకంగా కోర్టు ఉత్తర్వులు ద్వారా చట్టపరంగా స్వాధీనం చేసుకోవడం నేరమా అని ప్రశ్నించారు. ప్రజల సొమ్ము ప్రజలకు చెందాలి అని అక్రమ దారుడు నుండి స్వాధీనం చేసుకొని ప్రభుత్వం ప్రజలకే చెందే విధంగా చేస్తుందని దీనిలో ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డిని విమర్శించడం ఎంతవరకు సబబు అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి అండదండలతోనే అక్రమ దారుడుఆక్రమించుకున్నాడని రాజీవ్ రెడ్డికి తెలియదేమో వారి తాతను అడిగి తెలుసుకుంటే మంచిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గజేంద్ర రెడ్డి ఇబ్రహీంపురం శంకరమ్మ, సోమలగుడు చంద్ర, నాగులదిన్నె జబ్బర్, డాక్టర్ ఈరన్న, కిషోర్, కుమార్, బిల్డర్ వీరేష్, మిట్టు సోమపురం లింగన్న, ముగితి భార్గవ్ యాదవ్, సత్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు కేసుల్లో వేగంశిక్షల్లో కఠినత పోలీసుల కొత్త వ్యవస్థ

**బాపట్ల ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో నేరస్థులకు కఠినమైన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవడంలో డెడికేటెడ్ కోర్టు పోలీస్ పర్సన్స్ బృందం కీలక పాత్ర పోషించనుందని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ తెలిపారు. శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ బృందంతో ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పోలీస్ అధికారులతో వర్చువల్ విధానంలో మాట్లాడారు. నిందితులకు జైలు శిక్షల శాతం పెంచే లక్ష్యంతో జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ కోర్ట్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి, ఇన్స్పెక్టర్ స్థాయి అధికారిని పర్యవేక్షణకు నియమించినట్లు తెలిపారు. ప్రతి కోర్టుకు ఒక డెడికేటెడ్ కోర్టు పోలీస్ పర్సన్‌ను నియమిస్తూ మొత్తం 14 మందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ బృందం జిల్లాలోని 26 పోలీస్ స్టేషన్ల పరిధిలోని కేసులను పర్యవేక్షిస్తుంది. కేసు దర్యాప్తు పూర్తయ్యాక చార్జ్ షీట్ దాఖలు నుంచి విచారణ ముగిసే వరకు కోర్టు ప్రక్రియను సమగ్రంగా మానిటర్ చేయడం, సీసీ, పీఆర్సీ, ఎస్సీ నంబర్లు పొందడం, సాక్షులు--ముద్దాయిలకు సమన్లు అందేలా చర్యలు తీసుకోవడం, సాక్షులు ధైర్యంగా సాక్ష్యం చెప్పేలా పీపీ ముందు హాజరు చేయించడం వంటి బాధ్యతలు ఈ బృందానికి ఉంటాయని ఎస్పీ వివరించారు. నేరస్తులు సాక్షులను ప్రభావితం చేయకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. హత్య, అత్యాచారం, పోక్సో, గంజాయి వంటి తీవ్రమైన కేసుల్లో నిందితులు ఎట్టి పరిస్థితుల్లోనూ శిక్షల నుండి తప్పించుకోకుండా చూడాలని ఆదేశించారు. ప్రస్తుతం విచారణలో ఉన్న కేసుల్లో 100 శాతం శిక్షలు సాధించే దిశగా పని చేయాలని స్పష్టం చేశారు. నేరాలకు అడ్డుకట్ట వేయాలంటే కోర్టుల్లో కఠిన శిక్షలు విధించబడటం ఎంతో కీలకమని చెప్పారు. మే 1 నుంచి ఈ బృందం పూర్తిస్థాయిలో సేవలు ప్రారంభించనుందని, కోర్టు విధుల్లో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. సమస్యలు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ



సమావేశంలో సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, కోర్ట్ మానిటరింగ్ సెల్ ఇన్స్పెక్టర్ బాలనాగిరెడ్డి, డెడికేటెడ్ కోర్టు పోలీస్ పర్సన్స్ బృంద సభ్యులు పాల్గొన్నారు. వర్చువల్ విధానంలో రేపల్లె డీఎస్పీ ఏ. శ్రీనివాసరావు, బాపట్ల డీఎస్పీ సిహెచ్. చంద్రమౌళి, చీరాల డీఎస్పీ ఎండి. మోయిన్‌తో పాటు జిల్లాలోని సీఐలు, ఎస్సైలు హాజరయ్యారు.

# ధర్మవరంలో ఉపాధి శ్రామికులకు ఎస్సై లక్ష్మీకాంతం పలు చట్టాలపై అవగాహన

**బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం**

**వేసవి సెలవుల దృష్ట్యా పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**కాకినాడ జిల్లా ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో ఉపాధి శ్రామికులకు స్థానిక ఎస్సై లక్ష్మీకాంతం పలు ముఖ్యమైన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, పోక్సో చట్టం,మిస్సింగ్ కేసులపై సమగ్రంగా వివరించారు. ఎస్సై లక్ష్మీకాంతం మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టపరంగా నేరమని, ఇలాంటి ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత లింకులు, కాల్స్‌పై జాగ్రత్త వహించాలని హెచ్చరించారు. పిల్లల భద్రతకు సంబంధించి పోక్సో చట్టం ఎంత ముఖ్యమో వివరించిన ఆమె, అనుమానాస్పద పరిస్థితులు గమనించినప్పుడు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. మిస్సింగ్ కేసుల విషయంలో మొదటి గంటలే కీలకమని, ఆలస్యం చేయకుండా సమాచారం ఇవ్వాలని చెప్పారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వేసవి సెలవుల్లో పిల్లల ప్రవర్తనపై దృష్టి పెట్టాలని సూచించారు. ఎండల తీవ్రతతో పాటు సెలవుల్లో పొంచి ఉన్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు, విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. సెలవుల్లో సరదా కోసం పిల్లలు కాలువలు, చెరువులు,బావుల వద్దకు ఈతకు వెళ్లడంవల్ల లోతు తెలియక ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందని తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు. కావున



విద్యార్థులు కాలవలు,బావులు,వాగులకు దూరంగా ఉండాలని సూచించారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున మధ్యాహ్నం సమయంలో పిల్లలను బయటకు పంపవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీబీ జీ రామ్ జీ శ్రామికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాభారత యజ్ఞంనందుకురుపాండవుల జననం





**రామాపురం ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం రామాపురం నందు జరుగుతున్నటువంటి మహాభారత యజ్ఞ కార్యక్రమంలో ఈరోజు జరిగినటువంటి కథ కురుపాండవులు జననంఅనగా కౌరవులుపాండవులు జననంహరికథ భాగవతారని శారద హరికథ రూపంలోమహాభారత యజ్ఞానికి వచ్చినటువంటి భక్తాదులకు వివరించారు మహాభారతం విన్నవారికి ఎంతో పుణ్య కాలం వస్తుందని అన్నారు ఈరోజు నాలుగవ రోజు ఇంకను 11 రోజులు మహాభారతం జరుగుతుందని కావున ప్రజలు పాల్గొని మహా యజ్ఞాన్ని జయప్రదం చేయవలెనని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమంని ర్వహించినటువంటి వారు. కీర్తిశేషులుఅయోధ్య పురం బాలకృష్ణారెడ్డి వారి సతీమణి రాములమ్మ వారి జ్ఞాపకార్థం మద్దిరేవుల పద్మావతి అమ్మ మరియు వారి కుమారులుమద్దిరేవులరమేష్ రెడ్డి రవికుమార్ రెడ్డి. జగన్మోహన్ రెడ్డివారి కుటుంబ సభ్యులుఈ కార్యక్రమంలో. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ రెడ్డి. ఆగ్రో వెంకట్ రెడ్డి. రామాపురం మండల టిడిపి అధ్యక్షులు గాలివీటి సురేందర్ రెడ్డి సహదేవ రెడ్డిభవనం వెంకట్రామిరెడ్డి. అన్నయ్య. బాబు అయోధ్య పురం చిన్నరెడ్డి రెడ్డిదామోదర్ నాయుడు. భక్తవత్సల రెడ్డి బబుల్ రెడ్డి. జీవీ రమణచాంద్ భాషా మహేష్ రాజురామ చంద్రమహేష్ మరియు భక్తాదులు పాల్గొన్నారు

# హెల్తీ ఫుడ్‌తోనే ఆరోగ్య భవిష్యత్ ఎమ్మెల్యే

**బాపట్ల ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాలికల ఆరోగ్యం, భవిష్యత్తు దృష్ట్యా పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండే అలవాటు పెంపొందించాల్సిన అవసరం ఉందని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పిలుపునిచ్చారు. బాల్య వివాహాల నిర్మూలనలో అంగన్‌వాడీ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని ఆయన పేర్కొన్నారు. బాపట్ల పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన కిశోరి వికాసం--2026 వేసవి శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బాలికల్లో జంక్ ఫుడ్ వద్దు హెల్తీ ఫుడ్ ముద్దు అనే నినాదంతో అవగాహన పెంచాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. సమాజానికి మచ్చగా మారిన బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు. బాల్య వివాహాల వల్ల బాలికల విద్య, ఆరోగ్యం దెబ్బతింటాయని, తల్లిదండ్రుల్లో దీనిపై చైతన్యం కల్పించడం అత్యవసరమన్నారు. గ్రామ స్థాయిలో అంగన్‌వాడీలు చురుకుగా పనిచేస్తే ఈ సమస్యను పూర్తిగా నిర్మూలిం చవచ్చని విశ్వాసం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో చూపుతున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు. కిశోరి వికాసం



వంటి కార్యక్రమాలు బాలికల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంలో కీలకంగా మారుతాయని, వేసవి సెలవుల్లో ఇలాంటి శిక్షణ శిబిరాలు నిర్వహించడం సానుకూల పరిణామమన్నారు. మన ఆడబిడ్డల ఆరోగ్యం, విద్యే మనకు అత్యంత ప్రాధాన్యం అని పేర్కొన్న ఎమ్మెల్యే, అంగన్‌వాడీ కార్యకర్తలు అంకితభావంతో పనిచేసి బాపట్ల నియోజకవర్గాన్ని బాల్య వివాహ రహితంగా, ఆరోగ్యవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ధర్మవరం గ్రామంలో మురళిరాజు పర్యటన

**అప్పికొండ వెంకటరమణ మరియు పీర్ల సత్తిబాబు పలకరించిన మురళిరాజు**



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో అప్పికొండ వెంకటరమణ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి చేతికి ఆపరేషన్ చేసుకున్నారని వెంకటరమణని పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వెంకటరమణ కుటుంబానికి ఏ కష్టం వచ్చినా ఉండగా ఉంటానని భరోసా కల్పించారు అదే వీదంగా పీర్ల సత్తిబాబు ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలుకి ఆపరేషన్ చెయంచుకున్నారు అని తెలుసుకుని వారిని పలకరించి 5000/- ఆర్థిక సహాయం చేసినారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఙ నరసాపురం పార్లమెంటు పరిశీలకులుఙ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో బొల్లు నాగేశ్వరరావు ,కోలా తాతబాబు ,జువ్వల దొరబాబు ,కోన బాబ్జి ,పులి సత్తిబాబు గోగానని నానాజీ ,పిర్ల శివ గారు,చింతల రాజు ,అప్పికొండ విజయ్ కుమార్ ,అప్పికొండ పవన్ ,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా దినోత్సవం పై ర్యాలీ..

**ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది**



**చాగలమర్రి,ఏప్రిల్ 25( ప్రజాజ్యోతి న్యూస్ )** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శనివారం ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల డాక్టర్ అంజలి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మలేరియా, తదితర జ్వరాలు వైరస్ వలన, బ్యాక్టీరియా వలన, పరాన్న జీవుల నుంచి వస్తాయన్నారు. వాటి గురించి అవగాహన జాగ్రత్తలు పాటిస్తే సులువుగా నివారించవచ్చు అన్నారు. ఈ ర్యాలీలో హెల్త్ సూపర్వైజర్ మనోహర్, హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి, ఎం ఎల్ హెచ్ పీ లు, ల్యాబ్ టెక్నీషియన్ నాయక్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన తల్లిబిడ్డ ఆచూకీని గుర్తించిన పోలీసులు




**తాళ్లపూడి, ఏప్రియల్ 25, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామానికి చెందిన కడిమి కీర్తన తన కుమార్తెను తీసుకుని ఈనెల 19వ తేదీన సోదరుని ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి మరలా ఇంటికి రాకపోవడంతో భర్త కడిమి సాయి తాళ్లపూడి పోలీస్ స్టేషన్ నందు తన భార్యా బిడ్డ కనిపించడం లేదని ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదు పై తాళ్లపూడి ఎస్సై టి రామకృష్ణ ఆధ్వర్యంలో తల్లి బిడ్డ ఆచూకీ కోసం ముమ్మర గాలింపు చేపట్టి కుటుంబ కలహాల నేపథ్యంలో విజయవాడ బస్టాండ్ లో కుమార్తెతో ఉన్న కీర్తనను తాళ్లపూడి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పచెప్పినట్లు ఎస్సై తెలిపారు.

## దీక్షలో పాల్గొన్న చాగలమరి ఉపాధ్యాయులు..

**విజయవాడ ధర్నా చౌక్ వద్ద దీక్షలో పాల్గొన్న ఉపాధ్యాయ సంఘం నాయకులు**




**చాగలమర్రి , ఏప్రిల్ 25( ప్రజాజ్యోతి న్యూస్ )** పాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న నిరాహార దీక్షలో చాగలమర్రి ఎస్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంకర్, నంద్యాల జిల్లా కార్యదర్శి అజాం బేగ్, జిల్లా అదనపు కార్యదర్శి ఉస్మాన్ , సుబ్బారావు మహబూబ్ హుస్సేన్, గౌస్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా!..

**తహసీల్దార్ సరస్వతీ!..**



**వి.ఆర్.పురం,ఏప్రిల్25(ప్రజాజ్యోతినిధి)**వరరామ చంద్రాపురం, మండలంలోని,పోలవరం నిర్వాసిత గ్రామాల్లో గిరిజనేతర కుటుంబాలకు,పి.డి.ఎఫ్,వారిగాఆర్ఢఆర్, కాలనీలనందు గృహ నిర్మాణం చేపట్టుటకు తమ, తమ, యొక్కఆప్షన్లు ఫారంలు 1,2,3 సమర్పించుటకు చివరి తేది.28.04.20026 కావున సదరు గిరిజనేతర కుటుంబాల వారు త్వరితగతిన తమ ఆప్షన్ ఫారంలు సమర్పించ వలసినదిగా కోరదమైందని తహసీల్దార్ సరస్వతీ,తెలిపారు.

# ఆపరేషన్ వజ్రప్రహార్” గుర్రంకొండలో భారీ తనిఖీలు, నిఘా నీడలో కాలనీలు





**మదనపల్లి, ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా నేడుతెల్లవారుజామున రాయచోటి డీఎస్పీ శ్రీ యం కృష్ణ మోహన్ గారి ఆధ్వర్యంలో ఈగల్ సెల్ సిబ్బందితో కలిసి గుర్రంకొండ పట్టణంలో భారీ స్థాయిలో "కార్డన్ అండ్ సెర్చ్" ఆపరేషన్ నిర్వహించారు. గుర్రంకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ, జగనన్న కాలనీ ప్రాంతాల్లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టి కాలనీలను నిఘా నీడలో ఉంచారు.ఈ ఆపరేషన్‌లో భాగంగా 65 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. 8 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు.డ్రోన్ కెమెరాల సహాయంతో గల్లీ గల్లీ పర్యవేక్షించారు.ఉదయం 4:00 గంటల నుండి 7:30 గంటల వరకు తనిఖీలు కొనసాగాయి తనిఖీల సమయంలో 400 ఇళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. దాదాపు 1350 మంది స్థానికులతో ముఖాముఖి నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై సమాచారం సేకరించారు. వాహనాల తనిఖీలలో సరైన పత్రాలు లేని:22 మోటార్ సైకిళు ౢ 6 ఆటోలు 1 కారు స్వాధీనం చేసుకున్నారు. మాదక ద్రవ్యాల కేసుల్లో పాత నిందితుల ఇళ్లను ప్రత్యేకంగా తనిఖీ చేసి వారి ప్రస్తుత కార్యకలాపాలపై నిఘా పెట్టారు. ఈ సందర్భంగా రాయచోటి డీఎస్పీ శ్రీ యం ఆర్ కృష్ణ మోహన్ మాట్లాడుతూ జిల్లాలో నేర నియంత్రణ, అక్రమ కార్యకలాపాల నిరోధం కోసం ఇలాంటి ఆపరేషన్లు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలలో పాల్గొనే వారిపై పిట్ పిడియస్ యాక్ట్ మరియు పిడి యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాలనీల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. వివిధ పోలీస్ స్టేషన్ ల ఎస్ఐలు సీఐలు అధికారులు పాల్గొన్నరు .

# కూలీల బకాయిలపై వైయస్సార్సీపీ ధ్వజం

**బాపట్ల ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా వైయస్సార్సీపీ కార్యాలయంలో శనివారం పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షులు తోకల కృష్ణమోహన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం అమలులో జరుగుతున్న అవకతవకలపై కూటమి ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడిన కృష్ణమోహన్, ఉపాధి హామీ పథకాన్ని ప్రభుత్వం అవినీతిమయం చేసిందని ఆరోపించారు. ఇప్పటివరకు కూలీలు, కాంట్రాక్టర్లకు రూ.1000 కోట్లకు పైగా బకాయిలు పెండింగ్‌లో ఉంచడం వల్ల గ్రామీణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.గ్రామాలు, మండలాల్లో అధికార పార్టీలకు అనుకూలంగా ఫీల్డ్ అసిస్టెంట్లను నియమిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, నకిలీ మస్టర్లు, బినామీ కూలీల ద్వారా అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కూలీలకు కనీస వసతులు కల్పించడంలో కూడా నిర్లక్ష్యం కొనసాగుతోందని, తాగునీరు, మజ్జిగ వంటి ప్రాథమిక సదుపా యాలు అందించడం లేదని విమ ర్శించారు. ప్రభుత్వం వెంటనే బకాయిలు చెల్లించి, పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బాపట్ల నియోజకవర్గ పంచాయతీరాజ్ అధ్యక్షులు పిన్ని బోయిన ప్రసాద్, ఏఎంసీ మాజీ చైర్మన్ గవిని కృష్ణమూర్తి, పర్చూరు నియోజకవర్గానికి చెందిన మాజీ సర్పంచ్ వంకాయలపాటి భాగ్యరావు, రేగులగడ్డ అరుణ్ పవర్, కటికల యెహోషువ, యువజన విభాగం ఉపాధ్యక్షుడు ఐలా యేసుబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.



# వైస్ ఎంపీపీ బంక్ శ్రీను జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు

**కాకినాడ జిల్లా ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం రాచపల్లి గ్రామంలో వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీనివాస్ (బంక్ శ్రీను) జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు హాజరయ్యారు.ఆయన బంక్ శ్రీను చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.శ్రీను సేవలు, పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని గిరిబాబు అభినందించారు.ఈ సందర్భంగా గ్రామంలో నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీనుకి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా యూత్ సభ్యులు తమ అభిమాన నాయకులు ముద్రగడ గిరిబాబుకి,బంకు శ్రీనుకి భారీ గజమాల వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సారిపల్లి గంగరాజు,పెదిరెడ్డి నాని,గొర్ల రాంబాబు,సామన శివాజీ,నారిపిరెడ్డి వీరబాబు సారిపల్లి గోవింద్,ఎండి పేట యూత్ సభ్యులు,బంక్ శ్రీను అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.తనకు జన్మదిన శు భాకాంక్షలు ప్రత్యక్షంగా,పరోక్షంగా వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.



# అన్నవరంలో సత్యదేవుని కల్యాణానికి తరలిరండి-సత్యదీక్ష ప్రచార కర్త నల్లమిల్లి కృష్ణబాబు

**ఈ నెల 27న వైభవంగా జరగనున్న స్వామి వారి కళ్యాణం**

**కాకినాడ జిల్లా ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రముఖ పుణ్య క్షేత్రం అన్నవరంలో ఈ నెల 27 తేదీన జరగనున్న శ్రీ అనంతలక్ష్మి సత్యదేవుల దివ్య కళ్యాణ మహోత్సవం పురస్కరించుకుని ఆలయ చైర్మన్ ఐ.వి.రోహిత్,ఈవో నల్లం సూర్య చక్రధరరావు ఆదేశాల మేరకు ఆహ్వాన పత్రికలు భక్తులకు అందజేస్తున్నానని సత్యదీక్ష ప్రచార కర్త నల్లమిల్లి కృష్ణ బాబు తెలిపారు.ఈనెల 26వ తేదీ నుండి మే 2వ తేది వరకు అన్నవరం పుణ్యక్షేత్రంలో అనంతలక్ష్మి సత్యదేవుల దివ్య కళ్యాణ మహోత్సవం అత్యంత రమణీయంగా నిర్వహించబడుతోందని తెలిపారు.దీనిలో భాగంగా శనివారం కిర్లంపూడి, గెద్దనాపల్లి చిల్లంగి, జగపతినగరం ,రాజుపాలెం ముక్కోల్లు,తొలి తిరుపతి గ్రామాలలో స్వామివారి కళ్యాణ ఆహ్వాన పత్రికలను భక్తులకు అందజేస్తూ ప్రచారం చేపట్టారు.ఈ నెల 26 న ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుండి స్వామి అణివేటి మండపం వద్ద స్వామి అమ్మవారిని పెళ్ళికొడుకు పెళ్ళికుమార్తె చేయడం,రాత్రి 7 గంటలకు ఎదుర్కోలు ఉత్సవాలు, 27.4.26 సోమవారం రాత్రి 9 గంటలకు శ్రీ అనంతలక్ష్మి సత్యనారాయణ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం జరుగుతుందని,భక్తులందరూ స్వామి కళ్యాణాన్ని చూసి తరించాలని కృష్ణబాబు తెలిపారు.కళ్యాణం గురించి భక్తులకు వివరిస్తూ ఆహ్వాన పత్రికలు అందజేసారు.అలాగే ఈ నెల తేదీ గురువారం సాయంత్రం 4 గంటల నుండి కొండ దిగువన తొలి పాదాల వద్ద నుండి రథోత్సవం జరుపబడుతుందని భక్తులు గమనించాలని కోరారు. మే 2 శనివారం రాత్రి 7 గంటల నుండి నిత్య కళ్యాణ మండపం వద్ద స్వామి అమ్మవార్ల శ్రీ పుష్పయాగం మహోత్సవంలో భక్తులు పాల్గొనాలని స్వామి అమ్మవారు ఆశీస్సులు పొందాలని కృష్ణబాబు తెలియజేశారు.



## ఈవీఎంగోడౌన్ తనిఖీ చేసినజిల్లా ఇలా కలెక్టర్ నిశాంత్ కుమార్

వివిధ రాజకీయ పార్టీలు నాయకులు

నిరంతరంపటిష్టమైననిఘాఉండాలి



**రాయచోటి ఏప్రిల్, 25 ప్రజా జ్యోతి** జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24-7 ప్రకారం నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా రాయచోటి పట్టణం మార్కెట్ యార్డ్ లో ఉన్న ఈవీఎం గోదామును మంగళవారం రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈవీఎం గోడౌన్ లో అంతర్భాగాలను రాజకీయ పార్టీల సమక్షంలో గోదాము లోపల భద్రపరిచిన ఆయా ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్ లను, అక్కడి భద్రతా చర్యలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. అనంతరం వివిధ అంశాలలో రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన సందేహాలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డిఓ ఏ. శ్రీనివాస్ తాసిల్దార్ నరసింహ కుమార్ కలెక్టరేట్ ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ హరి , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాత పర్యటనలో కమిషనర్ రఘునాధ రెడ్డి తనిఖీలు



**బాపట్ల ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పురపాలక సంఘ కమిషనర్ జి. రఘునాధ రెడ్డి శనివారం తెల్లవారుజామునే పట్టణంలో విస్తృతంగా పర్యటించి ప్రజా సేవల అమలుపై సమీక్ష నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాలను సందర్శిస్తూ పారిశుధ్యం, మౌలిక సదుపాయాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు.మొదటగా 10వ సచివాలయం పరిధిలోని రాజ్యలక్ష్మి నగర్ ప్రాంతంలో కొనసాగుతున్న ప్రధాన డ్రెయిన్ డీసిల్టింగ్ పనులను పరిశీలించారు. పనుల నాణ్యత, వేగం సంతృప్తికరంగా ఉండేలా చూడాలని, ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా సమయానికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు.తరువాత 19వ వార్డు మార్కెట్ ప్రాంతంలో పారిశుధ్య కార్యక్రమాలను తనిఖీ చేసి, శానిటేషన్ సిబ్బందితో నేరుగా మాట్లాడారు. వార్డు వారీగా జరుగుతున్న పనులపై వివరాలు తెలుసుకుంటూ, పట్టణాన్ని శుభ్రంగా ఉంచడంలో వారి పాత్ర కీలకమని ప్రశంసించారు. విధుల్లో క్రమశిక్షణ పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.అనంతరం అన్నా క్యాంటీన్‌ను సందర్శించిన కమిషనర్, అక్కడి భోజన నాణ్యతను పరిశీలించారు. క్యాంటీన్‌కు వచ్చిన ప్రజలతో మాట్లాడి ఆహారం రుచి, సౌకర్యాలపై అభిప్రాయాలు సేకరించారు. ప్రజలకు నాణ్యమైన భోజనం అందేలా అన్ని ఏర్పాట్లు మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో పట్టణ ప్రణాళిక అధికారి ఎస్. మల్లిఖార్జున రావు, ఎస్జీఎస్డబ్ల్యూ మేనేజర్ కె. రాధ, సానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ ఆశ్రమం ను తనిఖీ చేసిన సివిల్ జడ్జి; వై .జె. పద్మశ్రీ




**గోపవరం ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి వై జె పద్మశ్రీ ఈరోజు షాలోమ్ అనాధ పిల్లల ఆశ్రమమును తనిఖీ చేయడం జరిగింది అదేవిధంగా న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేసి విద్యార్థుల తో వారి ఉన్నత స్థాయి విద్య గురించి మరియు చేతి వృత్తి పనులతో ఎలా ప్రావీణ్యం పొందాలి అని వివరించారు మీకు నచ్చిన విద్యను అభ్యసించి మీరు అభివృద్ధి చెంది మంచి మెలకువలతో ముందుకు సాగాలని మీ మనసుకు నచ్చిన విద్యను ఎన్నుకొని వాటిలో ప్రావీణ్యం పొంది భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అందుకోవాలని వారిని కోరారు .. అలాగే ఆశ్రమ పిల్లలందరికీ పండ్లు స్వీట్స్ స్వయంగా పంచి పెట్టారు . పిల్లలందరిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమము సెక్రటరీ ఏ దేవసుధ మరియు లీగల్ ఎయిడ్ కౌన్సిల్ న్యాయవాది ఎన్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# మలేరియా రహిత సమాజమే మన లక్ష్యం

## వైద్యాధికారి: వినీత్ కుమార్ రాజు

## సబ్ యూనిట్ అధికారి టి. నరసింహా రెడ్డి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని, బి. కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బి. కోడూరు, రామసముద్రం, పాయలకుంట, పెద్దుల్లపల్లి, మేకవారిపల్లి, ప్రభలవీడు, తంగేడుపల్లి, తుమ్మళ్లపల్లి, మున్నెల్లి, ఐతరంపేట గ్రామ ఆరోగ్య కేంద్రా లయందు భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో, వైద్యాధి కారి, డాక్టర్, యస్, వినీత్ కుమార్ రాజు, సబ్ యూనిట్ అధికారి, టి. నరసింహా రెడ్డి, ఆరోగ్య విస్తరణ అధికారి, ఎస్.ఎం బాషా, ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి నినాదాలతో ప్రజల్లో చైతన్యం నింపారు. ?ఈ సందర్భంగా వైద్యాధి కారి, డాక్టర్, వినీత్ కుమార్ రాజు,మాట్లాడుతూ.. మలేరియా అనేది కేవలం అనారోగ్యం మాత్రమే కాదని, సామాజిక బాధ్యతతో, అప్రమత్తతతో పూర్తిగా నిర్మూలించగలిగే వ్యాధి అని ఆయన పేర్కొన్నారు. ఆరోగ్య సిబ్బంది ప్రజలకు పలు సూచనలు చేశారు?నీటి నిల్వలు నివారించాలని ఇంటి పరిసరాల్లో, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పగిలిన కుండలు మరియు కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని నిల్వ ఉన్న నీరు దోమల పెరుగుదలకు కేంద్రంగా మారుతుందన్నారు నీటి ట్యాంకులు, డబ్బాలపై గట్టి మూతలు ఉంచాలని డ్రైనేజీ కాలువల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రవహించేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాత్రి పూట తప్పనిసరిగా దోమతెరలు వాడటం, దోమల నివారణ మందులు రాసుకోవడం ఉత్తమమని సాయంత్రం వేళల్లో శరీరం పూర్తిగా కప్పబడేలా పొడవైన చేతుల దుస్తులు ధరించాలన్నారు. జ్వరం, వణుకు, తలనొప్పి వంటి లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఉచితంగా రక్త పరీక్ష చేయించుకోవాలన్నారు. ప్రభుత్వ యంత్రాంగం చేస్తున్న కృషికి ప్రజల సహకారం "ప్రతి శుక్రవారం డ్రై డే తోనే "ఫలితం ఉంటుందని అధికారులు కోరారు. దోమల ఉత్పత్తి కేంద్రాలను నిర్మూలించడం ద్వారా మలేరియా రహిత, బి. కోడూరు మండలాన్ని నిర్మించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది, వైద్య సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్, చంద్రశేఖర్, ఏఎన్ఎం రమాదేవి, స్టాఫ్ నర్సస్, ఆశా కార్యకర్తలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# 50 లక్షలతో ఉర్దూ జూనియర్ కళాశాల పనులు ప్రారంభించిన గుమ్మనూరు నారాయణ స్వామి



**గుంతకల్లు ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏమిటో మరోసారి నిరూపిస్తూ, మాట ఇచ్చి మాట నిలబెట్టుకునే నాయకత్వానికి ప్రతీకగా నిలుస్తూ, గుంతకల్లు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలోని రూ: 50 లక్షలతో ఉర్దూ జూనియర్ కళాశాల పునర్నిర్మాణ పనులకు గుమ్మనూరు నారాయణ స్వామి పనుల ప్రారంభానికి ముందు శుభసూచకంగా టెంకాయలు కొట్టి, కళాశాల ప్రాంగణంలో పచ్చని మొక్కలు నాటి --- భవిష్యత్ తరాలకు జ్ఞానం, అభివృద్ధి, ఆశల విత్తనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 లో విజనరీ లీడర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రూపకర్త నారా చంద్రబాబు నాయుడు ?8 కోట్లతో మైనారిటీ సోదరుల భవిష్యత్తు కోసం నిర్మించిన ఈ కళాశాల, గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పాడైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ.. మాట ఇచ్చి మడమ తిప్పని నాయకుడు, ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన గుంతక ల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఎన్నికల హామీని కార్యరూపంలోకి తీసుకువ చ్చారు. ఆయన చొరవతో ?50 లక్షల నిధులు మంజూ రు కావడం, నేడు పనులు ప్రారంభం కావడం --- ఇది అభివృద్ధికి నిదర్శనం మాత్రమే కాదు, నాయకత్వా నికి ఒక స్టాండర్డ్!గుంతకల్‌లో మైనారిటీ విద్యకు నూతన యుగం ప్రారంభం.గతంలో ఏమైంది? మైనారిటీ సోదరులు ఎన్నోసార్లు అడిగినా పట్టించుకోని గత వైసీపీ నాయకత్వం పాఠశాలను అసాంఘిక కార్యకలాపాల కేంద్రంగా మార్చిన నిర్లక్ష్యం...కానీ ఇప్పుడు --- అదే స్థలం విద్యకు ఆలయం అవుతోంది, ఎవరెవరు మీకు అండగా ఉన్నారు? ఎవరు మీ అవసరాలను పట్టించుకు న్నారు?" అని మైనారిటీ సోదరులు ఆలోచించి అండగా నిలబడాలని అన్నారు. అలాగే, కొన్ని యూట్యూబ్ ఛానెల్స్ చేస్తున్న అసత్య ప్రచారంపై గట్టి హెచ్చరిక చేస్తూ--- "ఎక్కడో కూర్చొని విమర్శలు చేయడం కాదు... గుంతకల్‌కు వచ్చి, ఇక్కడ జరుగుతున్న అభివృ ద్ధిని చూసి మాట్లాడండి" అంటూ సవాల్ విసిరారు. జులై నాటికి పనులు పూర్తి చేసి, ఘనంగా కళాశాల ప్రారంభోత్సవం నిర్వహించేం దుకు సిద్ధమవుతున్నామని తెలిపారు. గుంతకల్లు నియోజకవర్గంలో ఉన్న 40 వేల పైగా మైనారిటీ సోదరులు భారీగా పాల్గొని ఈ చారిత్రక ఘట్టాన్ని విజయవం తం చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, వెంటనే ఉపాధ్యా యుల నియామకాలు జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. ముస్లిం మైనారిటీ సోదరులు, పట్టణ ప్రజలు మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ అభివృద్ధి యజ్ఞానికి మద్దతు తెలిపారు. మాట ఇచ్చి నిలబెట్టుకునే నాయకుడు...అభివృద్ధే ఆయుధంగా ముందుకు సాగే నాయకత్వం...గుంతకల్లు గర్వం --- గుమ్మనూరు జయరాం అన్నారు.

# రజకుల కులదైవం మడివాల మాచిదేవుని విగ్రహ విరాళం

## సుమారు రూ.91,000/- విలువగల విగ్రహాన్ని విరాళంగా ప్రకటించిన రాజా పంపనగౌడ్



**హోళగుంద, ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి న్యూస్ –** కులమతాలకు అతీతంగా సమాజం ఐక్యంగా ఉండాలనే సత్సంకల్పంతో, హోళగుంద మండల కేంద్రంలోని శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త, మాజీ సర్పంచ్ రాజపంపన్న గౌడ గొప్ప మనసు చాటుకున్నారు. మండల కేంద్రంలో గత 10 ఏళ్లుగా నిర్మాణం పూర్తికాక నిలిచిపోయిన రజక కులదైవం శ్రీ మడివాల మాచిదేవుని ఆలయానికి ఆయన అండగా నిలిచారు. సుమారు రూ.91,000 రూపాయల విలువైన రజకుల కుల దైవం మడివాల మాచిదేవుని విగ్రహాన్ని తన సొంత ఖర్చుతో ఇప్పిస్తానని రాజపంపన్న గౌడ హామీ ఇచ్చారు.రజక సంఘం పెద్దలతో సమావేశమైన ఆయన, కుల బాంధవులంతా ఐక్యంగా ఉండి అభివృద్ధి పథంలో పయనించాలని కోరారు.రజకుల సంక్షేమానికి, భవిష్యత్ కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.గ్రామ ప్రజలందరూ కులమత విభేదాలకు అతీతంగా కలిసిమెలిసి జీవించాలనీ,ఆ దేవుని ఆశీస్సులు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని రాజపంపన్న గౌడ ఆకాంక్షించారు.గత దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న విగ్రహ ప్రతిష్ఠకు రాజపంపన్న గౌడ గారు ముందుకు రావడంపై స్థానిక రజక సంఘం వారు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కురుకుంద నాగరాజు, డ్రైవర్ షేకన్న, కరెంట్ మల్లి, కరెంట్ లక్ష్మణ్, క్లబ్ ఈరన్న, ఏరురు రమేష్, ఎల్ఐసి లక్ష్మణ్, నాగేంద్ర, పెద్ద ఈరన్న, మల్లికార్జున, బీజేపీ ఉలిగన్న, నాగరాజు, కార్పెంటర్ రాజా, ఎలక్ట్రీషియన్ మల్లి, హనుమేష్, రమేష్, కృష్ణ, ఏరురు మల్లి, వద్రగేరి మల్లి మరియు రజక యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

# మలేరియా రహిత సమాజాన్ని నిర్మిద్దాం!

## మెడికల్ ఆఫీసర్(డాక్టర్)నీలుఫర్!..





**వి.ఆర్.పురం, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**మలేరియా రహిత సమాజాన్ని నిర్మిద్దాంమని,రేఖపల్లి మెడికల్ ఆఫీసర్ (డాక్టర్) నీలుఫర్, పిలుపునిచ్చారు. శనివారం, ప్రపంచ మలేరియా రోజు రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో డాక్టర్ నీలు ఫర్, ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం, ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రేఖపల్లి, పి.హెచ్.సి,నుండి రేఖపల్లి జంక్షన్ వరకు మలేరియా ర్యాలీ భారీగా నిర్వహించారు. ర్యాలీలో చిన్న ప్రాణులు –పెను ప్రమాదం, దోమ కాటు –పెను ముప్పు,దోమ పుట్టరాదు –దోమకుట్టరాదు,నెట్ కట్టు –దోమపట్టు, దోమతేరాలు వాడండి, మలేరియానుండి రక్షణ పొందండి,పరిసరాల పరిశుభ్రతే –ఆరోగ్యానికి తొలి మెట్టు,నీటి నిలువలు దోమలకు పుట్టినీళ్లు అని చెప్పుకుంటూ మానవరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా డాక్టర్ నీలుఫర్,మాట్లాడుతూ ప్రతి గ్రామలో నీటినిలువలు లేకుండా చూడండి ప్రజలందరూ పరిశుభ్రత పాటించండి, దోమతెరలు వాడండి, అని కోరారు.బూరుగువాడ గ్రామంలో దోమతెరలు పంపిణి చేయటం వాటిని ఎలా వాడాలి వాటి ఉపయోగాలు దోమతేరాలు విధిగా వాడాలి వాటిని షార్ప్ కంఫోర్ట్ సబ్బు వంటి వాటితో ఉతకాకూడదు చేపలు పట్టకూడదని,వివరించారు.చల్లటి నీటితో ముంచి అరవేయాలని, ఎక్కువ కాలం పనిచేస్తుందని సూచించారు. వీటిని ఎల్.ఎల్.ఐ. ఎన్,(లాంగ్ లాస్టీజ్ ఇన్సక్టిసైడ్ నెట్ )అంటారని పేర్కొన్నారు.ఇది క్రిమిశాం హారిక మందు,పూచిన దోమతెరని చెప్పారు.ఈ దోమతెరలు మలేరియా ప్రభావిత గ్రామంలో అంటే,అన్నవరం, రెడ్డిగూంపు, సుద్దగూడెం, బూరుగువాడ,నాగేంద్రపురం రామాపురం, సున్నామాటక్కా, దర్భాలంక, సోదేరుపాడు, గుళ్లేటివాడ, టేకులూరు కుందులూరు, కోకేరగూడెం జల్లివారిగూడెం, కన్నంపేట, కన్నాయిగూడెం,సున్నం వారిగూడెం,వెంకం పాలెం తదితర గ్రామాలలో పంపిణి చేయటం జరిగిందని తెలిపారు.ఈర్యాలీ,మానవహారం కార్యక్రమంలో హెచ్.ఏ,లు శ్రీనివాస్, సత్యనారాయణ, సతీష్,ఏ.ఎన్. ఎం,లు చంద్రమ్మ,లక్ష్మి, మహేశ్వరీ, మల్లేశ్వరి,కనక, పున్నమ్మ,సి.హెచ్.ఓ,లు అనూష, ఆశలు,తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న పాలనలో సంక్షేమం

**సాంకేతికత**

**అభివృద్ధి బాటలో డిజిటల్ అడుగులు**

**ఆలూరులో అట్టహాసంగా వి ఓ ఎ లకు 5జి స్మార్ట్ ఫోన్ల పంపిణీ....!**

**స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేసిన ఆలూరు తెదేపా ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి**



**ఆలూరు/హోళగుంద, ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి న్యూస్ –** సాంకేతిక విప్లవంతో గ్రామీణ అభివృద్ధిని పరుగులు తీయించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, అభివృద్ధి,సంక్షేమం, మెరుగైన సాంకేతికతతో రాష్ట్రం అభివృద్ధి బాటలో దూసుకెళ్తుందని ఆలూరు తెదేపా ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి పేర్కొన్నారు. శనివారం ఆలూరు నియోజకవర్గ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లకు (వి ఓ ఎ)లకు 5జి స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతతో రాష్ట్రంలో సాంకేతికతకు పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు. "చంద్రన్న పాలనలో సంక్షేమం – సాంకేతికత" అనే నినాదంతో ప్రతి పథకాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ఆమె తెలిపారు.పంపిణీ చేసిన 5+ స్మార్ట్ ఫోన్ల ద్వారా గ్రామ సంఘాల డేటా నమోదు మరింత సులభతరం అవుతుందని,డిజిటల్ సేవలు వేగవంతంగా లబ్ధిదారులకు అందుతాయని అన్నారు.ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా వి ఓ ఎ లు సమర్థవంతంగా పనిచేయవచ్చన్నారు.అభివృద్ధిని ప్రతి ఇంటికీ చేరువ చేయడమే మన లక్ష్యం. ఈ స్మార్ట్ ఫోన్లు గ్రామ సంఘాల అభ్యున్నతికి, పారదర్శకమైన సేవలకు దోహదపడతాయని టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో , డి ఆర్ డి ఏ అధికారులు, నియోజకవర్గ పరిధిలోని వి ఓ ఎ లు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మలేరియా అంతం మనతోనే సాధ్యం

**తొట్టిగారిపల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్.**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** మలేరియా అంతం మనతోనే సాధ్యమని తొట్టిగారి పల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్ అన్నారు. బద్వేల్ మండలంలోని, తొట్టిగారి పల్లెలో, శనివారం ఉదయం ప్రపంచ మలేరియా దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మలేరియా అంతం మనతోనే సాధ్యమని, బ్యానర్ చేతపట్టి, పలు వీధులలో ర్యాలీ నిర్వహించారు. లార్వాదశలోనే దోమలను అరికట్టాలని, దోమల నివారణకు దోమతెరలే శ్రేయస్కరమని, పరిసరాలను శుభ్రంగా పెట్టుకోవాలంటూ, నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ దోమ ద్వారానే చికెన్ గున్యా, మలేరియా, డెంగ్యూ, మెదడువాపు వ్యాధి, బోధకాలు పలు రకాల వ్యాధులు వస్తాయన్నారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ మాట్లాడుతూ, సిబ్బందిచే తాము ఇంటింటి లార్వా, ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నామన్నారు. లార్వా ఉన్నచోట నీటిని పడవేస్తున్నామన్నారు .డ్రైనేజీ కాలువలో, నిల్వ ఉన్న నీరు, తడి ప్రదేశాలలో అబేట్ , ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ ను చల్లిస్తున్నామన్నారు. అవసరమైన చోట మెడికల్ క్యాంపులను నిర్వహిస్తున్నామన్నారు. 104, విలేజ్ హెల్త్ క్లినిక్ లలో ప్రజల వద్దకే వైద్యం అందుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మందులు సమృద్ధిగా ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చంద్రావతి ,హెల్త్ అసిస్టెంట్లు వీరి జనార్ధన్ రావు, శ్రీరామయ్య, వెంకటసుబ్బయ్య, వైద్య సిబ్బంది మహేంద్ర, సుబ్బరాయుడు, ఈశ్వరమ్మ, ఏఎన్ఎం ,ఆశాలు పాల్గొన్నారు.

# పక్షం రోజులైనా అందని తాగునీరు

**పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించిన మహిళలు**

**ఖాళీ బిందెలతో కార్యాలయం ముందు మహిళల నిరసన...!**



**హోళగుంద, ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి న్యూస్ –** హోళగుంద మేజర్ పంచాయతీలో 5,6 వ వార్డులలో గత 15 రోజులుగా చుక్క తాగునీరు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానిక మహిళలు శనివారం అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఖాళీ బిందెలతో పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ తమ కాలనీల్లో పక్షం రోజులుగా నీటి సరఫరా నిలిచిపోయినా పట్టించుకునే నాథుడే కరువయ్యారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.నీళ్ల కోసం పంచాయతీ కార్యదర్శి చుట్టూ తిరిగితే కనికరించరని ,వాటర్ లైన్‌మెన్లను అడిగితే ఇదిగో... అదిగో....అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప నీరు సరఫరా చేయడం లేదని అధికారుల బాధ్యతారాహిత్యంపై మండిపడ్డారు.అధికారులు గదుల్లో కూర్చుంటే, తాము మాత్రం నీటి కోసం కిలోమీటర్ల దూరం అలమటించాలా? అని వారు ప్రశ్నించారు.దీంతో పంచాయతీ కార్యాలయం వద్ద కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. పంచాయతీ ప్రత్యేక అధికారి చక్రవర్తి స్పందిస్తూ.. ఇటీవల వాటర్ లైన్‌మెన్లు విధులకు గైర్హాజరు కావడం మరియు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగడం వల్లే ఈ సమస్య తలెత్తిందని సంజాయిషీ ఇచ్చుకున్నారు. శనివారం సాయంత్రం కల్లా నీటి సరఫరా చేస్తామని హామీ ఇవ్వడంతో మహిళలు తాత్కాలికంగా వెనుదిరిగారు. సమస్య వచ్చాక సాకులు వెతకడం అధికారులకు అలవాటుగా మారిందని,లైన్‌మెన్లు లేకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం పంచాయతీ బాధ్యత కాదా...? 15 రోజులు ప్రజలు దాహంతో నకనకలాడుతుంటే యంత్రాంగం ఏం చేస్తోంది...? అంటూ స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు స్పందించని పక్షంలో కార్యాలయం ముందే బైఠాయించి పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని మహిళలు,స్థానిక ప్రజలు హెచ్చరించారు.

## బిజినెస్

### గేమర్స్, యువత కోసం జియో న్యూ ప్లాన్..





ప్రముఖ టెలికామ్ సంస్థ రిలయన్స్ జియో గేమర్స్‌ను, యువతను లక్ష్యంగా చేసుకుని సరికొత్త ప్రీపెయిడ్ ప్లాన్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. 'జియో యూత్ అండ్ గేమింగ్ ప్లాన్ పేరుతో వచ్చిన ఈ ప్లాన్ ధరను రూ.459 గా నిర్ణయించింది. డేటాతోపాటు గేమింగ్, ఎంటర్‌టైన్‌మెంట్ ప్రయోజనాలను కూడా ఈ ప్లాన్‌లో అందిస్తున్నారు. ప్లాన్ వివరాల్లోకి వెళ్తే.. రూ.459 రీచార్జ్‌తో 28 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. ఈ సమయంలో వినియోగదారులకు మొత్తం 61 జీబీ హైస్పీడ్ డేటా అందుబాటులో ఉంటుంది. రోజుకు 2 జీబీ చొప్పున 56 జీబీ డేటాతో పాటు.. అదనంగా మరో 5 జీబీ డేటా కూడా అందిస్తారు. అపరిమిత వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు కూడా ఈ ప్లాన్‌లో భాగంగా ఉన్నాయి. ఈ ప్లాన్ ద్వారా జియో గేమ్స్, క్లౌడ్ గేమింగ్ యాక్సెస్‌ను మై జియో యాప్‌లో పొందవచ్చు. వీటితోపాటు మూడు నెలలపాటు జియో హాట్‌స్టార్ మొబైల్ సబ్‌స్క్రిప్షన్, స్నాప్‌చాట్‌ం సబ్‌స్క్రిప్షన్ ఉచితంగా లభిస్తాయి. ముఖ్యంగా సుమారు రూ.35,100 విలువైన గూగుల్ జెమినీ ప్రో యాక్సెస్‌ను 18 నెలలపాటు ఉచితంగా అందిస్తుండటం ఈ ప్లాన్‌లో ప్రధాన ఆకర్షణగా చెప్పవచ్చు. గేమింగ్, సోషల్ మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ ప్రయోజనాలను ఒకేచోట అందించడం ద్వారా యువత సెగ్మెంట్‌లో తమ స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని జియో భావిస్తోంది. ఆసక్తి ఉన్న వినియోగదారులు మై జియో యాప్ లేదా జియో అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఈ ప్లాన్‌ను రీచార్జ్ చేసుకునే అవకాశం ఉన్నది.

### స్నాప్‌చాట్‌కు పోటీగా.. ఇన్‌స్టా కొత్త యాప్




ఇంటర్నెట్ డెస్క్: మెటాకు చెందిన సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఇన్‌స్టాగ్రామ్ కు యువతలో ఉన్న క్రేజ్ గురించి వేరే చెప్పక్కర్లేదు. తాజాగా ఈ ప్లాట్‌ఫాం వినియోగదారుల కోసం కొత్త ఆలోచనతో ముందుకు వచ్చింది. స్నాప్‌చాట్‌కు పోటీగా ఇన్‌స్టాలోనూ 'ఇన్‌స్టాంట్స్' పేరుతో క్విక్ ఫొటో షేరింగ్ యాప్‌ను ప్రారంభించింది. దీని సహాయంతో వినియోగదారులు యాప్‌లోని కెమెరాను ఉపయోగించి ఒకే ట్యాప్‌తో ఫొటోలు తీసుకోవచ్చు. వీటిని షేర్ చేసిన అనంతరం చాట్ లిస్ట్‌లో 24 గంటల పాటు ఉండి ఆ తర్వాత వాటంతట అవే డిలీట్ అవుతాయి. అయితే ఈ యాప్‌లో ఎడిటింగ్ ఫీచర్లను ఇన్‌స్టాగ్రామ్ అందుబాటులోకి తీసుకురాలేదు. తాము తీసిన ఫొటోలకు వినియోగదారులు కేవలం టెక్స్ట్ మాత్రమే జోడించగలరు. 'ఇన్‌స్టాంట్స్' యాప్‌లోని కెమెరాను ఉపయోగించి తీసిన చిత్రాలను మాత్రమే షేర్ చేయగలరు. ఒకేసారి పలువురు మిత్రులతో వీటిని పంచుకోవచ్చు. మొబైల్ గ్యాలరీలోని ఫొటోలను అప్‌లోడ్ చేసే అవకాశం ఉండదు. ప్రస్తుతం ఈ యాప్ స్పెయిన్, ఇటలీలోని ఆండ్రాయిడ్ ఐఓఎస్ (ఊూ) వినియోగదారులకు అందుబాటులో ఉంది. త్వరలోనే ఇతర దేశాల్లోనూ ఈ సేవలు విస్తరించనున్నట్లు తెలిపింది. ఇప్పటికే ఈ ఫీచర్‌తో స్నాప్‌చాట్, లాకెట్, బీరియల్ వంటి యాప్‌లు ఉన్నాయి. యువతకు మరింత దగ్గరయ్యేందుకు ఇన్‌స్టా కూడా ఈతరహా యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది.

# అపార్ట్‌మెంట్ల ధరలు పెరిగే అవకాశం!




పశ్చిమ ఆసియా యుద్ధం నేపథ్యంలో నిర్మాణ రంగం కష్టాల్లో కూరుకుపోయింది. అసలే మార్కెట్ లేక అయోమయంలో ఉన్న బిల్డర్లకు యుద్ధం రూపంలో మరో బాంబ్ పేలింది. దాంతో సామాన్య మధ్యతరగతి ప్రజల సొంతింటి కల చెదిరే పరిస్థితులు ఏర్పడ్డాయి. నిర్మాణ రంగంలో అన్ని వస్తువుల ధరలు పెరిగిపోవడంతో రానున్న రోజుల్లో ఇళ్లు, ఫ్లాట్ల ధరలు పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. పెట్రోల్, డీజిల్ వంటి ముడి చమురు, సహజ వాయువు కొరత, సరుకు రవాణాకు అంతరాయం, తగ్గిన ముడి పదార్థాల దిగుమతులు నిర్మాణ రంగాన్ని షేక్ చేస్తున్నాయి. ఇంధన వనరులపై ఆధారపడిన నిర్మాణ సామగ్రి తయారీ సంస్థలపై తీవ్ర ప్రభావం పడుతోంది. దీంతో సిమెంట్, స్టీల్, అల్యూమినియం, శానిటరీ, రంగులు, ప్లంబింగ్ పైపులు, యూపీవీసీ వంటి గృహ నిర్మాణ సామగ్రి ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. నెల రోజుల వ్యవధిలో ఆయా ఉత్పత్తుల ధరలు 20--50 శాతం మేర పెరిగిపోయాయి. దీంతో నిర్మాణ వ్యయం అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయి గృహ నిర్మాణదారులు, డెవలపర్లు హడలెత్తిపోతుండగా, వారు ఇళ్లు, ఫ్లాట్ల ధరలు పెంచక తప్పని పరిస్థితి నెలకొంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**ఉత్పత్తుల తయారీలో చమురు కీలకం..**

నిర్మాణ రంగంలో సిమెంట్, స్టీల్ తయారీ దేశీయంగానే ముడి పదార్థాలపై ఆధారపడి ఉండటంతో ఆయా ఉత్పత్తులపై పెద్దగా ప్రభావం లేదు. కానీ రవాణా అంతరాయం కారణంగా వీటి ధరలు 10--15 శాతం వరకు పెరిగాయి. కాగా టైల్స్, శానిటరీ, అల్యూమినియం, రంగులు, యూపీవీసీ, పీవీసీ పైపులు, ఎలక్ట్రిక్ వైర్లు వంటి ఉత్పత్తుల తయారీలో గ్యాస్, పెట్రోల్, డీజిల్ అత్యంత కీలకంప్రస్తుతం గల్ఫ్ దేశాల నుంచి చమురు సరఫరా తగ్గడంతో ఆయా ఉత్పత్తుల తయారీపై తీవ్ర ప్రభావం పడుతోంది. దీంతో పీవీసీ కోసం ఇతర దేశాల మీద ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా దిగుమతి చేసుకునే యూపీవీసీ కిటికీలు, తలుపులు, గ్లాస్‌లు, శానిటరీ వేర్ వంటి వాటి ధరలు 40 శాతం పైనే పెరిగాయి. మొత్తం మీద నిర్మాణ సామగ్రి సరఫరాలో అంతరాయం, కొరత కారణంగా భవన నిర్మాణ వ్యయం 15--20 శాతం మేర పెరిగింది. ఈ భారాన్ని డెవలపర్లు చివరిగా గృహ కొనుగోలుదారులకు బదిలీ చేయడం తప్పనిసరి. ఫలితంగా అపార్ట్‌మెంట్ల ధరలు చదరపు అడుగు (చ.అ.)కు రూ.250--300 వరకు పెరిగే అవకాశం ఉందని అంటున్నారు.

**ఎన్నికల ప్రభావం**

నిర్మాణ సామగ్రి సరఫరాలో అంతరాయంతో పాటు నిర్మాణ రంగంపై ఎన్నికల ప్రభావం కూడా పడింది. పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు, అస్సాం వంటి రాష్ట్రాలలో ఎన్నికల నేపథ్యంలో నిర్మాణ రంగ కార్మికులు సొంత ప్రాంతాలకు వెళ్లిపోయారు. దీంతో నిర్మాణ కార్యకలాపాలు నెమ్మదించాయి. నిర్మాణ వ్యయం, వినియోగ ఖర్చులు, వడ్డీల భారం డెవలపర్లపై పడుతోంది. దీంతో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు డెవలపర్లకు అధిక పెట్టుబడులు అవసరం అవుతాయి. దీంతో నిర్మాణ పనులు ఆలస్యమయ్యే అవకాశం ఉంది. మరో ఆరు నెలల పాటు ఈ యుద్ధం ఇలాగే కొనసాగితే నిర్మాణ సామగ్రి తయారీ సంస్థలు కుదేలవడంతో పాటు వడ్డీ రేట్లు పెరిగే ప్రమాదం కూడా ఉందని చెబుతున్నారు.

# యాక్సిస్ బ్యాంకు లాభం రూ.7,071 కోట్లు.. డివిడెండ్ రూ.1

ప్రముఖ ప్రైవేట్ రంగ యాక్సిస్ బ్యాంకు 2025-26 చివరి త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. జనవరి-మార్చి త్రైమాసికంలో రూ.7,071 కోట్ల నికరలాభాన్ని నమోదుచేసింది. అంతకుముందు ఇదే కాలంలో నమోదైన రూ.7,117 కోట్లతో పోలిస్తే 0.6 శాతం తగ్గుదల నమోదైంది. బలహీనమైన వడ్డీయేతర ఆదాయం, అధిక కేటాయింపులే ఇందుకు కారణంగా బ్యాంక్ పేర్కొంది. అయితే గత డిసెంబర్ త్రైమాసికం నికర లాభం రూ.6,489.57 కోట్లతో పోలిస్తే 9 శాతం వృద్ధి సాధించింది. బ్యాంకు నికర వడ్డీ ఆదాయం 5% పెరిగి 14,457 కోట్లకు చేరుకుంది. నికర వడ్డీ మార్జిన్ 2 బేసిస్ పాయింట్ల మేర తగ్గి 3.62 శాతానికి చేరింది. బ్యాలెన్స్ షీట్ బలోపేతానికి అదనంగా రూ.2001 కోట్ల ప్రొవిజన్లను కేటాయించినట్లు బ్యాంకు పేర్కొంది. దీంతో మార్చి త్రైమాసికంలో ప్రొవిజన్లు రూ.3,522 కోట్లకు చేరాయి. బ్యాంకులో మొండి బకాయిలు కొంతమేర తగ్గుముఖం పట్టాయి. డిసెంబరు త్రైమాసికంతో పోలిస్తే రూ.6007 కోట్ల నుంచి రూ.4,709 కోట్లకు తగ్గాయి. దీంతో రుణాల నాణ్యత మెరుగుపడింది.

కార్యకలాపాల లాభం గతేడాదితో పోలిస్తే 7 శాతం తగ్గి రూ.10,013 కోట్లకు చేరింది. ఖర్చులు 6 శాతం పెరిగాయి. మార్చి త్రైమాసికంలో రూ.606 కోట్ల ట్రేడింగ్ నష్టాల వల్ల వడ్డీయేతర ఆదాయం దెబ్బతిన్నట్లు బ్యాంకు పేర్కొంది. వాటాదారులకు ప్రతి షేరుకు రూ.1 డివిడెండ్ సిఫార్సు చేసినట్లు ప్రకటించింది. మొత్తంగా చూస్తే, అధిక ప్రొవిజన్లు, ట్రేడింగ్ నష్టాలతో వార్షిక లాభం తగ్గినప్పటికీ, నికర వడ్డీ ఆదాయం, ఆస్తి నాణ్యత విషయంలో బ్యాంకు మెరుగైన ఫలితాలను కనబరిచింది. డిజిటల్ లావాదేవీల్లో బ్యాంకు తన హవా కొనసాగిస్తోంది. మార్చి త్రైమాసికంలో 10 లక్షలకు పైగా క్రెడిట్ కార్డు యూజర్లను కొత్తగా నమోదు చేసింది

## అజేయ శతకంతో రాహుల్ విధ్వంసం..

# పంజాబ్ ముందు రికార్డు లక్ష్యం..!





సొంత మైదానంలో ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్ కేఎల్ రాహుల్(152 నాటౌట్) ఆకాశమే హద్దుగా చెలరేగి శతకంతో గర్జించాడు. అరుణ్ జైట్లీ స్టేడియంలో అభిమానులను బౌండరీల వర్షంలో ముంచెత్తిన రాహుల్ పంజాబ్ కింగ్స్ బౌలర్లకు మూడు చెరువుల నీళ్లు తాగించాడు. పటిష్టమైన పంజాబ్ బౌలింగ్ దళాన్ని తుత్తునియలు చేసిన రాహుల్.. రెండో వికెట్‌కు నితీశ్ రానా(91)తో కలిసి 220 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. అర్ష్‌దీప్ సింగ్ వేసిన ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో బౌండరీ ఢిల్లీ భారీ స్కోరందించాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఢిల్లీ క్యాపిటల్స్ సొంత గడ్డపై భారీ స్కోర్ కొట్టింది. మూడో ఓవర్లోనే పథుమ్ నిశాంక(11)ను అర్ష్‌దీప్ సింగ్ (1-49) ఔట్ చేసినా కేఎల్ రాహుల్(152 నాటౌట్), నితీశ్ రానా(91)లు క్రీజునంటుకుపోయారు. ఈ సీజన్‌లో అదరగొడుతున్న పంజాబ్ కింగ్స్ బౌలర్ల భరతం పట్టిన ఇద్దరూ పోటీపడి బౌండరీలతో విరుచుకుపడగా ఢిల్లీ స్కోర్ బోర్డు రాకెట్ వేగంతో పరుగులు పెట్టింది.

6, 4, 4 ,4, 6

బార్ట్‌లెట్ వేసిన 12వ ఓవర్లో రానా రెచ్చిపోయాడు. ఆరు బంతుల్ని 6, 4, 4 ,4, 6గా మలిచి 28 రన్స్ పిండుకోవడంతో పాటు అర్ధ శతకం సాధించాడు. అనంతరం అర్ష్‌దీప్ సింగ్‌ను రాహుల్ ఉతికేస్తూ 6, 4, 4 బాదగా స్కోర్ 190 దాటింది. కాసేపటికే యాన్సెన్ ఓవర్లో స్ట్రెయిట్ బౌండరీతో 47 బంతుల్లోనే రాహుల్ ఐపీఎల్‌లో ఆరో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. శతక భాగస్వామ్యం నెలకొల్పిన ఈ ద్వయాన్ని చాహల్ విడదీసినా.. బౌండరీ లైన్ వద్ద క్యాచ్ అందుకున్నప్పటికీ కాలు రోప్‌కి తగలడంతో టీవీ అంపైర్ నాటౌట్ ఇచ్చాడు. సెంచరీకి చేరువైన రానా మరో రన్స్ జోడించి అయ్యర్ సూపర్ క్యాచ్‌కు ఔటయ్యాడు. అనంతరం డేవిడ్ మిల్లర్(3 నాటౌట్) జతగా రాహుల్ ఢిల్లీకి 263 పరుగుల భారీ స్కోరందించాడు. 12, 51 పరుగుల వద్ద జీవనదానం లభించడంతో రెచ్చిపోయిన రాహుల్ పంజాబ్ ఊహించనంత స్కోర్ కట్టబెట్టాడు.

### సన్‌రైజర్స్ కెప్టెన్‌గా అతడే ఉండాలి'.. సెహ్వాగ్ సంచలన వ్యాఖ్యలు



ఆస్ట్రేలియా దిగ్గజం, సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ ఐపీఎల్-2026 సీజన్‌లో తొలి మ్యాచ్ ఆడేందుకు సిద్ధమయ్యాడు. శనివారం జైపూర్ వేదికగా రాజస్తాన్ రాయల్స్‌తో జరగనున్న మ్యాచ్‌లో కమ్మిన్స్ బరిలోకి దిగడం ఖాయమైంది. దీంతో తాత్కాలిక కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న ఇషాన్ కిషన్ తన బాధ్యతలను కమ్మిన్స్‌కు అప్పగించే అవకాశముంది. అయితే కమ్మిన్స్ గైర్హాజరీలో సన్‌రైజర్స్ జట్టును కిషన్ అద్భుతంగా నడిపించాడు. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో హైదరాబాద్ నాలుగో స్థానంలో కొనసాగుతోంది. కెప్టెన్‌గా, బ్యాటర్‌గా కిషన్ విజయవంతమయ్యాడు. దీంతో కమ్మిన్స్ తిరిగొచ్చినా కెప్టెన్‌గా కిషన్‌నే కొనసాగించాలని చాలా మంది మాజీలు సూచిస్తున్నారు. కానీ టీమిండియా మాజీ క్రికెటర్ వీరేందర్ సెహ్వాగ్ ఇందుకు విరుద్ధంగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. ఇషాన్ కిషన్ నుంచి కెప్టెన్సీ బాధ్యతలను కమ్మిన్స్ తిరిగి తీసుకోవాలని సెహ్వాగ్ తెలిపాడు. "కమ్మిన్స్ తిరిగి రావడం ఎస్ఆర్‌హెచ్‌కు అతిపెద్ద ప్లస్ పాయింట్. అయితే కిషన్ నుంచి కమ్మిన్స్ కెప్టెన్సీ బాధ్యతలు తీసుకోవాలి. కమ్మిన్స్ జట్టుకు దూరంగా ఉండటం వల్లే ఇషాన్ కిషన్‌కు కెప్టెన్సీ బాధ్యతలు ఇచ్చారు. ఇప్పుడు కమ్మిన్స్ తిరిగి అందుబాటులోకి వచ్చాడు. కాబట్టి అతడే జట్టును నడిపించాలి. కమ్మిన్స్ ఒక సీనియర్ కెప్టెన్ మాత్రమే అద్భుతమైన ఆల్‌రౌండర్ కూడా. సరైన సమయంలో కమ్మిన్స్ అందుబాటులోకి వచ్చాడు. అయితే కమ్మిన్స్ ప్లేయింగ్ ఎలెవన్‌లోకి ఎవరి స్థానంలో వస్తాడన్నదే ప్రశార్థకంగా మారింది. అతడిని మధుశంక స్థానంలో తుది జట్టులోకి తీసుకునే అవకాశముంది" క్రిక్‌బజ్ షోలో సెహ్వాగ్ పేర్కొన్నాడు.

## స్పోర్ట్స్

### ఢిల్లీ క్యాపిటల్స్ అరుదైన ఘనత



పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్ సందర్భంగా ఢిల్లీ క్యాపిటల్స్ అరుదైన ఘనత సాధించింది. సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్ పేరిట ఉన్న ఆల్‌టైమ్ రికార్డును సమం చేసింది. ఐపీఎల్-2026లో ఢిల్లీ క్యాపిటల్స్ ఇప్పటికి ఆరు మ్యాచ్‌లు పూర్తి చేసుకుంది. వీటిలో మూడు గెలిచిన ఢిల్లీ.. మూడు ఓడిపోయింది. తొలి మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌పై విజయం సాధించిన అక్షర్ సేన.. ఆ తర్వాత ముంబై ఇండియన్స్‌నూ ఓడించింది. అనంతరం గుజరాత్ టైటాన్స్ చేతిలో ఒక్క పరుగు తేడాతో ఓడిన ఢిల్లీ.. చెన్నై సూపర్ కింగ్స్ చేతిలోనూ ఓటమి పాలైంది. ఆ తర్వాత ఆర్సీబీపై ఆరు వికెట్ల తేడాతో గెలిచిన ఢిల్లీ చివరగా సన్‌రైజర్స్ చేతిలో ఓటమిపాలైంది. తాజాగా సొంతమైదానం అరుణ్ జైట్లీ స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌ను ఢీకొట్టింది. ఇందులో భాగంగా ఢిల్లీ సారథి అక్షర్ పటేల్ టాస్ గెలిచాడు. తద్వారా ఐపీఎల్‌లో వరుసగా తొమ్మిదిసార్లు టాస్ గెలిచిన జట్టుగా ఢిల్లీ క్యాపిటల్స్.. సీఎస్‌కే, సన్‌రైజర్స్ రికార్డును సమం చేసింది.

ఐపీఎల్‌లో వరుసగా అత్యధికసార్లు టాస్ గెలిచిన జట్లు ఇవే

సన్‌రైజర్స్ హైదరాబాద్- 9 సార్లు (2015-16 సీజన్)
చెన్నై సూపర్ కింగ్స్- 9 సార్లు (2019)
ఢిల్లీ క్యాపిటల్స్- 9 సార్లు (2025-26 సీజన్)
చెన్నై సూపర్ కింగ్స్- 8 సార్లు (2018-19)
రాజస్తాన్ రాయల్స్- 8 సార్లు (2023).

# శ్రీనివాస మంగాపురం నుంచి ఫస్ట్ సింగిల్.. 'అలేల్లే అలేల్లే' డేట్ లాక్!

టాలీవుడ్ యువ దర్శకుడు అజయ్ భూపతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ 'శ్రీనివాస మంగాపురం' ఈ సినిమాతో సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయమవుతుండగా, రవీనా టాండన్ కూతురు రాషా థడాని హీరోయిన్‌గా టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. అయితే తాజాగా మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమాకు సంబంధించిన మొదటి సాంగ్ "అలేల్లే అలేల్లే" ఏప్రిల్ 29న విడుదల చేయబోతున్నట్లు తెలిపారు. ఈ పాటకు శ్రీమణి సాహిత్యం అందించగా జి.వి. ప్రకాష్ కుమార్ డ హరిప్రియ కలిసి పాడరు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందించాడు. జయకృష్ణ ఘట్టమనేని, రాషా థడానితో పాటు, కలెక్షన్ కింగ్ మోహన్ బాబు ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తున్నాడు. '=ఴ 100', 'మంగళవారం' వంటి వైవిధ్యమైన చిత్రాల తర్వాత అజయ్ దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండటంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. చందమామ కథలు పిక్చర్స్ బ్యానర్‌పై జెమిని కిరణ్ నిర్మిస్తుండగా, ప్రముఖ నిర్మాత అశ్వినీ దత్ సమర్పిస్తున్నారు. ఇది ఒక ఇంటెన్స్ లవ్ డ్రామాగా రూపొందుతోంది.






## 2026 సమ్మర్‌కి దూరంగా స్టార్ హీరోలు...

### మిడ్ రేంజ్ సినిమాలకి గోల్డెన్ ఛాన్స్

టాలీవుడ్‌లో సమ్మర్ సీజన్ అంటే సాధారణంగా స్టార్ హీరోల భారీ సినిమాలు, బాక్సాఫీస్ రికార్డుల సందడి గుర్తుకు వస్తాయి. అయితే 2026 మే నెల మాత్రం పూర్తి భిన్నంగా ఉండనుంది. ఈసారి పెద్ద స్టార్ల సినిమాలు లేకపోవడంతో థియేటర్లలో ఒక రకమైన 'స్టార్ వాక్యూమ్' కనిపిస్తోంది. కానీ ఇదే పరిస్థితి చిన్న, మిడ్‌రేంజ్ సినిమాలకు గోల్డెన్ ఛాన్స్‌గా మారింది. సమ్మర్ హాలిడే సీజన్ కావడంతో ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లకు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో భారీ ఓపెనింగ్స్ కోసం స్టార్ పవర్ లేకపోయినా, ఒకసారి పాజిటివ్ టాక్ వస్తే కలెక్షన్స్‌ను నిలబెట్టుకునే అవకాశం ఈ సినిమాలకు ఉంది. అందుకే ఈసారి సక్సెస్ పూర్తిగా కంటెంట్ చేతుల్లోనే ఉందనే అభిప్రాయం బలపడుతోంది. గతంలో స్టార్ ఇమేజ్ ఒక సినిమాను కనీసం మొదటి వీకెండ్ వరకైనా లాగేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. సోషల్ మీడియా, రివ్యూల ప్రభావంతో వర్డ్ ఆఫ్ మౌత్ కీలకంగా మారింది. మంచి కథ, బలమైన భావోద్వేగాలు, ఎంగేజింగ్ స్క్రీన్‌ప్లే ఉంటే స్టార్ లేకపోయినా ప్రేక్షకులను థియేటర్లకు రప్పించవచ్చని ఇటీవల వచ్చిన పలు సినిమాలు నిరూపించాయి. ఈ మేలో రిలీజ్ అవుతున్న సినిమాలు కూడా అదే ట్రెండ్‌ను ఫాలో అవుతున్నాయి. ఈ సీజన్‌ను మరింత ఆసక్తికరంగా మార్చుతున్న అంశం 'కంబ్యాక్ స్టోరీస్'. సమంత రూత్ ప్రభు చాలా గ్యాప్ తర్వాత 'మా ఇంటి బంగారం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇది ఆమెకు సాధారణ రిలీజ్ కాదు.. ఒక రీడెఫినిషన్. నటిగా మాత్రమే కాకుండా ప్రొడ్యూసర్‌గా కూడా అడుగు పెడుతున్న సమంతకు ఇది ఒక భారీ ఛాలెంజ్. ఫ్యామిలీ ఎమోషన్స్‌తో కూడిన ఈ కథ ప్రేక్షకులను ఆకట్టుకుంటే, ఆమె కెరీర్‌లో కీలక మలుపు తిరిగే అవకాశం ఉంది. మరోవైపు నిఖిల్ సిద్ధార్థ్ పరిస్థితి కూడా కీలక దశలోనే ఉంది. 'కార్తికేయ 2' తర్వాత వచ్చిన ఫ్లాప్స్ అతని మార్కెట్‌పై ప్రభావం చూపించాయి. ఇప్పుడు 'స్వయంభు' వంటి భారీ పీరియాడిక్ ప్రాజెక్ట్‌తో వస్తున్న నిఖిల్‌కు ఇది డూ ఆర్ డై పరిస్థితి. భారీ బడ్జెట్, విభిన్న కథాంశం ఈ సినిమాను సక్సెస్ చేస్తే అతని కెరీర్ మరో స్థాయికి చేరుకోగలదు. లేకపోతే మరింత ఒత్తిడి ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇక దర్శకుడు తరుణ్ భాస్కర్ విషయానికి వస్తే, డైరెక్టర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆయన యాక్టర్‌గా మాత్రం ఇంకా తన స్థానం కోసం పోరాడుతున్నారు. 'గాయపడ్డ సింహం' సినిమాతో మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఈ చిత్రం అతనికి నటుడిగా సర్వైవల్ టెస్ట్‌గా మారింది. మొత్తానికి, టాలీవుడ్ సమ్మర్ 2026 ఒక కీలక పరీక్షగా నిలుస్తోంది. స్టార్ పవర్ లేకపోయినా కంటెంట్ బలంగా ఉంటే సినిమాలు ఎలా నిలబడతాయో, అలాగే ముఖ్య నటుల కెరీర్లు ఎలా మలుపుతీసుకుంటాయో ఈ సీజన్ నిర్ణయించనుంది.


## ప్రియాంక చోప్రాకు అరుదైన గౌరవం



హీరోయిన్ ప్రియాంక చోప్రాకు అరుదైన గౌరవం లభించింది. ఆమెను 'గ్లోబల్ వాన్ గార్డ్' పురస్కారం వరించింది. ఆసియా పసిఫిక్ కమ్యూనిటీకి చెందిన అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులను 'గోల్డ్ హౌస్' సంస్థ 'గోల్డ్ గాలా' ఈవెంట్‌లో సత్కరిస్తుంటుంది. 'గోల్డ్ గాలా -- 2026' ఐదో వార్షికోత్సవం ఈ ఏడాది మే 9న లాస్ ఏంజిల్స్‌లోని మ్యూజిక్ సెంటర్‌లో జరగనుంది. ఈ వేడుకలోనే ప్రియాంక చోప్రా గ్లోబల్ వాన్ గార్డ్ సత్కారం అందుకోనున్నారు. సినిమా పరిశ్రమలో పాతిక సంవత్సరాల కెరీర్, ఏషియన్ పసిఫిక్ అండ్ వెస్ట్రన్ ఇండస్ట్రీల మధ్య వారధిగా ఉండటం వంటి అంశాల నేపథ్యంలో ప్రియాంకను ఈ అవార్డుకి ఎంపిక చేశారు. ప్రియాంకతో పాటు అమెరికన్ నటుడు చార్లెస్ మైఖేల్ మెల్టన్, సౌత్ కొరియన్ సింగర్ కిమ్ యూన్ జే వంటి వారు ఈ వేడుకలో పురస్కారాలను అందుకోనున్నారు. 'ఏ న్యూ గోల్డ్ వరల్డ్' థీమ్‌తో జరగనున్న 'గోల్డ్ గాలా -- 2026' ఈవెంట్‌లో సినీ ఇండస్ట్రీతో? పాటు వ్యాపారం, ఫ్యాషన్, స్పోర్ట్స్ వంటి ఇతర రంగాల్లో ప్రతిభ చూపిన వారికి కూడా అవార్డులను ప్రదానం చేస్తారు. వివిధ రంగాలకు చెందిన 650 మంది ప్రముఖుల సమక్షంలో 'గోల్డ్ 100' జాబితాలో ఉన్న వారికి అవార్డులు ప్రదానం చేస్తారు.

## మెక్సికో వీధుల్లో 'వారణాసి'..

### రాజమౌళి-మహేశ్ సినిమాపై గ్లోబల్ రేంజ్ రెస్పాన్స్!




భారతీయ సినిమా ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కలయికలో రూపుదిద్దుకుంటున్న భారీ బడ్జెట్ చిత్రం 'వారణాసి'. ఈ చిత్రం తాజాగా మెక్సికో సిటీలో జరుగుతున్న అతిపెద్ద పాప్ కల్చర్ ఫెస్టివల్ 'జజశా వీశ 2026 కామిక్ కాన్‌లో సందడి చేసింది. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో ప్రదర్శించిన ఫస్ట్ గ్లింప్స్ చూసి అంతర్జాతీయ ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఇక ఈ వేడుకకు రాజమౌళి స్వయంగా హాజరు కాలేకపోయినప్పటికీ, ఆయన పంపిన ప్రత్యేక వీడియో సందేశం ఇప్పుడు ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. మెక్సికో అభిమానులందరికీ నమస్కారం! 'వారణాసి' కేవలం ఒక సినిమా మాత్రమే కాదు.. అదొక అద్భుతమైన సాహసయాత్ర. భారతీయ పురాణ గాథలను (మైథాలజీ), ప్రపంచస్థాయి యాక్షన్‌తో మేళవించి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం అని రాజమౌళి పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ సినిమాలో మహేశ్ బాబును రాజమౌళి చూపిస్తున్న విధానంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రపంచ ప్రేక్షకులు మునుపెన్నడూ చూడని ఒక కొత్త మహేశ్‌ను ఈ సినిమాలో చూస్తారు అని జక్కన్న భరోసా ఇవ్వడం గమనార్హం. గ్లింప్స్‌లో మహేశ్ బాబు పొడవాటి జుట్టు, రఫ్ గడ్డంతో చాలా కరుకుగా కనిపించారు. మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలో షూట్ చేసిన యాక్షన్ సీక్వెన్స్ హాలీవుడ్ స్థాయిని మించి ఉన్నాయని అక్కడి ప్రేక్షకులు ప్రశంసిస్తున్నారు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,